ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H 543

ఉదయం ★★★ Telephones: 74212, 74343

ఘంటచుట్టలు
శ్రేష్ఠమైనవి
ఎందుకంటె ఇవి ఇతర చుట్టలవలె మీ అమూల్యమైన లాలాజలం అనే అమృతాన్ని విస్తారంగా బయటకు పోనీయక మీ తర్కశక్తికి తోడ్పడును.
Depot N.H.R. Nagar 4Lane, GUNTUR
రేవతి టుబాకో కంపెనీ, గొలిగూడ, హైదరాబాద్ (A. P.)

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

కంచి ధర్మవరం బెనారస్ పెంగుతూరు
పట్టుచీరలకు
లక్ష్మీజనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ.2

122659

సంపుటి 13 సంచిక 24 | విజయవాడ, జులై 24, 1972 సోమవారం | 6 పేజీలు 18 పైసలు (Inclusive of Excise Duty)

డిసెంబర్ 31 లోగా మొత్తం దేశానికి ఒకే భూకమతాల శాసనం

రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య ఏకాభిప్రాయం కుదిరినట్టు శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ ప్రకటన

కొత్త సీలింగ్‌ను 1971 జనవరి 24 నుంచి అమలు పరచడానికి ఢిల్లీ సమావేశంలో అంగీకారం

న్యూఢిల్లీ, జులై 23—

భూకమతాల పరిమితికి దేశమంతటా 1972 డిసెంబర్ 31 వ తేదీలోగా శాసనాలు చేయడానికి, అయిదుగురు సభ్యులుగల కుటుంబానికి భూకమతాల పరిమితి 10 నుంచి 18 స్టాండర్డు ఎకరాలుగా నిర్ణయించడానికి ముఖ్యమంత్రులు అంగీకరించారు.

నీటిపారుదల సౌకర్యాలు కలిగి, రెండు పంటలు పండే భూముల విషయంలో పరిమితి 10 నుంచి 18 ఎకరాలు వుండాలని, ఒక పంటపండే భూముల విషయంలో 27 ఎకరాల పరిమితి, మెటభూముల విషయంలో 54 ఎకరాల పరిమితి వుండాలని కూడా నిర్ణయించారు. ఇది 1971 జనవరి 24 వ తేదీనుంచి అమలుజరపాలని ముఖ్యమంత్రుల సమావేశం నిర్ణయించింది.

1971 జనవరి 24 వ తేదీన కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎన్నికల ప్రణాళికలో తీసుకొన్న భూసంస్కరణలను అమలు జరపడానికి వాగ్దానం చేశారు.

కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం జరిగింది.

భూకమతాల పరిమితి నిర్ణయించే యూనిట్‌గా పరిగణించే కుటుంబం భార్యభర్తలు, ముగ్గురు మైనర్ పిల్లలు వుండాలని, ఇందులో మేజర్ పిల్లలను చేర్చరాదని ముఖ్యమంత్రుల సమావేశం నిర్ణయించింది. కుటుంబంలో మేజరు కుమారులను ప్రత్యేక యూనిట్‌గా పరిగణిస్తారు. ఈ భూకమతాల పరిమితి ఉటూ అన్ని మతాలవారికి వర్తిస్తుందని శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ చెప్పారు.

ఈ భూకమతాల పరిమితి కనవాలంటే కలిగి రేషనాలు, కాఫీ, రబ్బరు, ఎలకోతల అను మినహాయిస్తారు.

వంశపారంపర్యంగా వస్తున్న భూములు పరిగణించరు.

ముఖ్యమంత్రుల సమావేశం ఈ రోజు జరిగి కొన్ని నిర్ణయాలకు అనుగుణంగా అన్ని రాష్ట్రాలు కార్యాలు రూపొందించాలని ఈ సమావేశం కోరింది

భూకమతాల పరిమితి కాసాలు అమలు విషయంలో ముఖ్యమంత్రుల మధ్య పూర్తి అంగీకారం కలదని కేంద్రమంత్రి ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ చెప్పారు

ప్రయివేటు వనరులద్వారా సాగుఅయ్యే భూమి, ప్రయివేటు వనరుల ద్వారా సాగుకాని భూమి 1:1.5 నిష్పత్తిలో వుంటుందని, అయితే ఎటి పరిస్థితులలోను దాని పరిమితి 18 ఎకరాలకు మించరాదని ఫక్రుద్దీన్ చెప్పారు.

దీనిగురించి రాష్ట్రాలు, చెరువులు గొట్టపు బావులుగా పరిగణించడం జరిగదని అయన అన్నారు. ఒకవేళ పండే భూకమతాల పరిమితి 27కు, మెట్ట భూముల పరిమితి 54 కు మించరాదని, తమిళనాడులో మాత్రం మెట్ట భూముల పరిమితి 60 ఎకరాల వరకు వుంటుందని ఫక్రుద్దీన్ చెప్పారు.

భూకమతాల పరిమితి కుటుంబ యూనిట్‌గా భార్య, భర్త ముగ్గురు మైనర్ పిల్లలను పరిగణిస్తారని, మేజర్ కుమారులందరినీ ప్రత్యేక కుటుంబాలుగా పరిగణించడం జరుగుతుందని శ్రీ ఫక్రుద్దీన్ చెప్పారు.

ముస్లిం కుటుంబాలు

ఒక ప్రశ్నకు వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎ. పి. షిండే సమాధానం చెబుతూ, ఒకరికంటె ఎక్కువమంది భార్యలుగల ముస్లిం విషయంలో మొదటి భార్యగాక మిగతా భార్యలను కుటుంబంలో అదనపు సభ్యులుగా గుర్తిస్తారని అన్నారు. మైనర్ పిల్లలతో సహా కుటుంబ సభ్యుల సంఖ్య మొత్తం అయిదుకు మించరాదని అయన వివరించారు.

భూకమతాల పరిమితి తగ్గుతున్న అమలు జరిపిన తరువాత మిగులు తేలిన భూముల వివరాలను వచ్చే డిసెంబర్ 13 వ తేదీనాటికి అందజేయాలని కోరాను. మిగులు భూములు వుంటే ప్రజా శ్రేయస్సు దృష్టిలో వుంచుకొని వాటి పంపిణీకి రాష్ట్రాలకు స్వేచ్ఛ వుంటుంది.

పేదవి తిరగితుల భూముల విషయంలో వెయిటేజ్ ఇవ్వడంలో ముఖ్యమంత్రులు తుది నిర్ణయాలను దృష్టిలో వుంచుకోవాలని. అయితే అది గరిష్ఠ పరిమితికి మించరాదని శ్రీ ఫక్రుద్దీన్ స్పష్టం చేశారు.

నష్టపరిహారం

మిగులు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నప్పుడు తప్పించుకవలసిన నష్టపరిహారాన్ని గురించి శ్రీ షిండే వివరిస్తూ, ఈ నష్టపరిహారం దేశమంతటా ఒకేవిధంగా వుండబోదని అయా ప్రాంతాలనుబట్టి వ్యత్యాసం జరిగి వుంటుందని అహమ్మద్ చెప్పారు.

మిగులు భూములకు నష్టపరిహారం ఎంత చెల్లించాలనే నిర్ణయం రైతులపట్టం అ భూమిని వారికి తిరిగి అప్పగిస్తారో, అన్యక్రాంతమైన ప్రధానమైన అంశం అని శ్రీ షిండే చెప్పారు. ఎట్టి పరిస్థితులలోను నష్టపరిహారం భూమి మార్కెట్ విలువను బట్టి వుండబోదని అయన చెప్పారు.

మిగులు భూమిని పొందినవారు సులభ

(మిగతా 3 వ పేజీలో)

కేరళ పి. సి. సి. కార్యదర్శిపై అత్యాచారం

కొచ్చిన్, జులై 23— కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆంటోని ప్రయాణంచేస్తున్న కారుపై కొందరు రాళ్ళు విసిరారని, తిరువనంతపురం వద్ద ఆయనపై ప్రయివేటు కాలేజీలపట్ల కేరళ ప్రభుత్వం విధానానికిరిసగా ఆందోళన చేస్తున్నవారు అత్యాచారం జరిపారని తెలుస్తున్నది.

కొంతమంది ప్రదర్శకులు శ్రీఆంటోని మెడపట్టుకుని కారు బయటకు లాగాలని ప్రయత్నించారని ఆలెప్పీ డి. సి. సి. అధ్యక్షుడు శ్రీ టి. ప్రభాకరన్ చెప్పారు.

పోలీసుల జోక్యం లేకపోతే దాడి మరింత తీవ్రంగా వుండేదని అయన అన్నారు.

శ్రీ ఆంటోనిపై తన్నే పరిస్థితులను కూడా కేరళ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎ. పి. దాస్ అన్నారు.

కాంగ్రెస్ నాయకులపై అత్యాచారాలను నిర్దేశించి తీవ్ర పరిణామాలు తప్పవని అయన అన్నారు.

ఆంటోనిపై అత్యాచారం వార్త విని దిగ్భ్రాంతి చెందానని కేరళ రవాణా మంత్రి శ్రీ గోవిందన్ నాయర్ వ్యాఖ్యానించారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రప్రదేశ్ అగ్నిబాధితుల సహాయ నిధి
వారు సమస్తం కోల్పోయారు.
మన మంచితనంపై ఆశను కూడా
వారు కోల్పోరాదంటే ఎంతో కొంత
సాయం చేసి ఆదుకొనండి.
మీ విరాళాలు వెంటనే పంపండి

సర్వీసుల ప్రాంతీయ కరణ సమస్య

పథకం అమలుకు రాజ్యాంగం సవరణ

తెలంగాణా ఎన్. జి. ఓ. ల నాయకుని సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 23—

సర్వీసుల ప్రాంతీయకరణ పథకాన్ని అమలుపరచడానికి ఏదయినా న్యాయపరమైన సందిగ్ధమైన చిక్కులు వున్నట్టయితే రాజ్యాంగంలోని 16 (4) వ ఆర్టికల్‌ను సవరించాలని కేంద్రాన్ని కోరుతూ రాష్ట్ర శాసనసభ తీర్మానించాలని తెలంగాణా ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షులు శ్రీ కె. రామకృష్ణారెడ్డి కోరారు.

తెలంగాణా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాజ్యాంగాన్ని సవరించగలమని కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసింది. ఇప్పుడు రాష్ట్రాలు ప్రవేశపెట్టిన రద్దుచేయబడిన రాజ్యాంగాన్ని సవరించిన కేంద్ర ప్రభుత్వం ఇంకా కొనసాగుతూ కూడా రాజ్యాంగాన్ని సవరించడం కష్టమేమీ కాదని అయన విలేకరులతో చెప్పారు.

సర్వీసుల ప్రాంతీయకరణకై కేంద్ర

(మిగతా 3 వ పేజీలో)

కేంద్ర మంత్రులుగా డి.పి. ధార్, టి.ఎ. పాయ్‌ల ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ, జులై 23—

నేటి ఉదయం ఇక్కడ రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఉత్సవంలో శ్రీ దుర్గాప్రసాద్ ధార్, శ్రీ టాన్సే అనంత్‌పాయ్‌లు కేంద్ర మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు.

శ్రీ ధార్ ప్రణాళిక మంత్రిత్వశాఖను, శ్రీ పాయ్ రైల్వే మంత్రిత్వ శాఖను నిర్వహిస్తారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఈ ఇద్దరు కొత్త మంత్రులచేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు

ఈ ఉత్సవానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ కొందరు సీనియర్ క్యాబినెట్ మంత్రులు హాజరయ్యారు.

శ్రీ ధార్ రాజ్యాంగంపేరిట ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీ పాయ్ దేవుడిపేరిట ప్రమాణస్వీకారంచేశారు. శ్రీ ధార్ వయస్సు 52 సంవత్సరాలు. మాజీ జీవిత భీమా సంస్థ అధ్యక్షుడు శ్రీ పాయ్ వయస్సు 50 సంవత్సరాలు.

పౌరవిమానయాన మంత్రి శ్రీ హనుమంతయ్య, పారిశ్రామికాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ మొయిదుల్ హక్ చౌధురి రాజీనామా చేసిన పదిరోజుల తరువాత ఈ రెండు క్యాబినెట్ మంత్రి పదవులు ఖాళీ అయ్యాయి

ఈ నూతన మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవం పరిగా పది నిమిషాలలో ముగిసింది. ఇది రాష్ట్రపతి భవన్‌లోని ప్రత్యేకమైన గదిలో ఏర్పాటైంది.

ఈ ఉత్సవానికి హాజరైనవారిలో రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్, వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్, పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఉమా శంకర్ దీక్షిత్, న్యాయశాఖ మంత్రి శ్రీ హిత్. ఆర్. గోఖలే, కొత్త రేడియో, విమానాశ్రయాల మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్, ఉక్కు శాఖ మంత్రి శ్రీ మోహన్ కుమార్ మంగళం వున్నారు.

ఇటీవల ఉత్సవాలలో రాష్ట్రపతి తేనీటివిందు చేయడం సంప్రదాయంగా వుండేది. కాని, భూటాన్ రాజు మరణం సంతాపంగా వేడుక సంతాప దినంగా పాటిస్తున్నందున ఈ కార్యక్రమాన్ని రద్దుచేశారు.

కొత్త రైల్వే విధానం: శ్రీ పాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, జులై 23— రైల్వేల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ కొత్త రైల్వే విధానాన్ని గురించి కాసేపు సంతర్పించిన ప్రతిపాదనలను వేడు మూడవప్రాయంగా తెలియచేశారు.

రైల్వేల ప్రధానంగా జాతీయ సేవాసంస్థ కావాలని అయన నొక్కిచెప్పారు. లాభాలకు అవకాశాలు కల్పించడం జాతీయ సేవా సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా వున్నప్పుడే సాధ్యపడగలదని అయన పేర్కొన్నారు.

రైల్వే మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన పిదప రైల్వేబోర్డు సభ్యులతో సరి ఉయం కొనడం అయిన 90 నిమిషాలపాటు ఇష్టాగోష్ఠి జరిపారు.

దేశంలోని నేటి దారిద్ర్యస్థితిని దృష్టిలో వుంచుకొని తమ లక్ష్యాలను, ముందువెనుకలను స్పష్టంగా నిర్వచించాలని అయన రైల్వే బోర్డు సభ్యులను కోరారు.

ఇటీవలి లక్ష్యాలను, ప్రాధాన్యతను నిర్ణయించడంలో రైల్వేలు కేవలం ధనం మీదనే ఆధారపడకుండా, ఇప్పటి వనరులను పెంపొందించడానికి మొత్తం దేశంలోని రైల్వే ఉద్యోగులలో అవగాహనను, స్ఫూర్తిని మరింతగా అభివృద్ధిపరచడానికి కృషి చేయాలని అయన రైల్వే బోర్డు సభ్యులను కోరారు.

దేశంలో మూడు రోజులు సంతాపదినాలుగా ప్రకటన

భూటాన్ రాజుమృతి సందర్భంగా ఢిల్లీ ప్రకటన

భూటాన్‌రాజు భౌతికకాయం థింపూకి కొనిరాక

న్యూఢిల్లీ, జులై 23—

భూటాన్ రాజు జిగ్మీదోర్జి వాంగ్‌చుక్ మృతి సందర్భంగా దేశంలో మూడు రోజులపాటు సంతాప దినాలుగా పరిగణించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ మూడు రోజులు ఢిల్లీలోను, వివిధ రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల రాజధానులలోను జాతీయ పతాకాలను అవనతం చేస్తారు. విందులు, వినోద కార్యక్రమాలను రద్దుచేశారు.

రాజు భౌతికకాయం భూటాన్‌కు కొనిరాక

థింపూ (భూటాన్), జులై 23— రాజు జిగ్మీదోర్జి వాంచుక్ భౌతికకాయాన్ని వేడుకలకు తీసుకొనివచ్చారు. ఇక్కడ 49 రోజులపాటు వుంచుతారు.

43 సంవత్సరాల రాజు గుండెజబ్బు వలనంగా శుక్రవారం రాత్రి నైరోబీలో కాలధర్మం చెందారు.

భూటాన్ సంప్రదాయం ప్రకారం కనీసం 49 రోజులు సంతాపదినాలుగా పరిగణించాలని భూటాన్ అధిక మంత్రి దాసో దోగియాల చెప్పారు.

భౌతికకాయాన్ని ఎయిర్ ఇండియా విమానంలో కలకత్తాకు తీసుకువచ్చి, అక్కడనుంచి హెలికాప్టర్‌లో ఇక్కడకు తెచ్చారు

విమానం కలకత్తా చేరినప్పుడు భారత ప్రభుత్వం ఉన్నతాధికారులు హాజరయారు.

విమానం క్రిందికి రాగానే భూటాన్ మత గురువులు విమానంలో ప్రవేశించి మంత్రాలు తదితర ప్రార్థనలు చేశారు.

రాకుమారుడు జిగ్మీసింఘే వాంచుక్‌తో పాటు రాకుమార్తె, భూటాన్ అధికారులు కలకత్తానుంచి రాజు భౌతికకాయం వెంట థింపూ వచ్చారు.

రాజువెంట నైరోబీ వెళ్ళివచ్చిన భారతీయ డాక్టరు భౌతికకాయాన్ని హిమాలయ ప్రాంతం సద్దుతుల ప్రకారం చెడిపోకుండా కాపాడుతారని చెప్పారు.

రాజు భౌతిక కాయాన్ని థింపూనూపది ప్రక్కన గల రాజభవనంలో వుంచుతారు.

సంతాప కాలంలో వేయిమంది మతగురువులు మంత్రాలు చదువుతూ ప్రార్థనలు చేస్తారు.

మహాబోధి బిక్షువుల సంతాపం

మహాబోధి బిక్షువులు భూటాన్ రాజు మరణంపట్ల సంతాపం వెలిబుచ్చారు.

ఇక్కడ ప్రత్యేకంగా జరిగిన సమావేశంలో వీరు "సూత్రపఠనం" పఠించారు.

ఏమిటీ! ఈ రోజు విజయవాడ వెళ్ళే ట్రైను ఇంత రష్‌గా వుంది విజయవాడకు సినిమా కాలు ఎవరైనా వస్తున్నారా?

అదేం లేదండీ — అవాడమాసం మొదలయిందికదా. అశోక్ స్టోర్సులో ప్రతి సంవత్సరంవలెనే ఈసారికూడా చాలా రకాలు ఎక్కువ తగ్గింపు ధరలకు అమ్ముతున్నారు అందుకనే ఎవరికి వాళ్ళే కొందరవడుతున్నారు. ముందుగా వెళితే మంచి రకాలు దొరుకుతాయని.

ఆంధ్రజ్యోతి నిర్వహించు ఆంధ్రప్రదేశ్ అగ్నిబాధితుల సహాయ నిధికి
చలనచిత్ర ప్రదర్శనలు
రోజూ 3 ఆటలు * రోజుకో ఉత్తమ చిత్రం
గుంటూరు-విజయా టాకీసులో — గుడివాడ-భాస్కర్ టాకీస్‌లో
అన్నపూర్ణ పిక్చర్స్ నేడు జగపతి పిక్చర్స్
దొంగరాముడు 24.7.72 [సోమవారం] అదృష్టవంతులు

నాణ్యత మాస్టష్టి
Panama 20 CIGARETTES
ఖ్యాతి తెచ్చింది
లక్షలాది ప్రజల

పనామా సిగరెట్
GOLDEN పూర్తిగా భారతీయమైనది—

... శాలు లేకుండా కాలేజీలలో ప్రవేశం దొరకని పరిస్థితి

ప్రభుత్వప్రకటనలపట్ల హైదరాబాద్ ఎయిడెడ్ కళాశాలల నిర్వాహకుల నిర్లక్ష్య ధోరణి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 23—

శాసనసభలోను, బయటా ప్రభుత్వం పదే పదే చేసిన ప్రకటనలతో నిమిత్తం పెట్టుకోకుండా నగరంలోని ఎయిడెడ్ కళాశాలల నిర్వాహకులు, వందలకు వందలు విరాళాలు చెల్లిస్తే తప్ప విద్యార్థులకు ప్రవేశం ఇవ్వడంలేదు.

నగరంలో ఇంటర్ మీడియెట్ తరగతులు వున్న సుమారు 40 కళాశాలలో దాదాపు మూడు వంతులు ప్రైవేటుకళాశాలలు. మిగిలినవి ప్రభుత్వ కళాశాలలు, స్థానికియా విద్యా విద్యాలయ నిర్వహణలోని కళాశాలలో ఇంటర్ మీడియెట్ తరగతులు లేవు.

మొత్తం 40 కళాశాలలు నడుపుతున్న ఒక్కొక్కదానిలో రెండు వందల మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించినా, ఎనిమిది వేలమందికి అవకాశం దొరుకుతుంది. అయితే, ప్రవేశం కోరే విద్యార్థుల సంఖ్య ఒక అంచనా ప్రకారం, 22 నుంచి 24 వేల వరకు వుంది.

మొన్న జరిగిన ఎస్. ఎస్. సి. పరీక్షలకు హాజరైన లక్ష ఏభై వేలమంది విద్యార్థులలో మూడవ వంతు నగర ప్రాంతాలకు చెందిన వారే. అందువల్ల వీరిలో 33 శాతం ఉత్తీర్ణులు అయినట్లు భావించినా, పాతిక వేలమంది తేలిగా వుంటారు.

ప్రభుత్వ కళాశాలలో ప్రవేశానికి తెలంగాణావారికే ప్రాధాన్యత ఇస్తున్నదృష్ట్యా, కేవలం మూడు శాతం సీట్లు మాత్రమే ఆంధ్ర ప్రాంతంవారి పిల్లల కొరకు కేటాయించడం కూడా విద్యార్థుల ఇబ్బందిని ఇనుమడింపజేసింది.

ఈ కారణంవల్ల ప్రభుత్వ కళాశాలలో ప్రవేశం దొరకని విద్యార్థులంతా వున్న నగరాలకు ప్రైవేటు కళాశాలలో ప్రవేశం కొరడంలో ఈ కళాశాల యాజమాన్యం తమకు తోచినట్లు విరాళాలు అడుగుతున్నాయి.

ఉదాహరణకు న్యూ సైన్స్ కాలేజి ఏటా మొత్తం 115 రూపాయలు అయినప్పటికి, ప్రతివారు విధిగా 100 రూపాయలు విరాళం అడవంగా చెల్లించాలని కఠినంగా బోర్డుమీద నోటీసు పెట్టారు.

అదనంగా ఎస్సాటుచేసే తరగతులకు విడియమించే అధ్యాపకులకు అదనంగా గ్రాంటు ఇవ్వకూడదని ప్రభుత్వం తన విధిమంగా పెట్టుకోవడంవల్ల కూడా ప్రైవేటు కళాశాలవారు అదనపు తరగతులు ఏర్పాటు చేసేందుకు ముందుకు లేరు.

దీనికితోడు గోదుచుట్టు పెరుగుతున్నట్లుగా సికింద్రాబాద్‌లోని వాటుగు వందల సీట్లు తగ్గిపోయాయి.

మరో నాలుగు వందలమంది ప్రవేశానికి అవకాశంవున్న "ఏటీ కాలజీ"లో ఈ సంవత్సరం ఇంటర్ మీడియెట్ కొద్దు ఎత్తివేశారు.

జూనియర్ కళాశాలల అధ్యాపకులసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ టి. ల కేశ్వరరావు, "సిటీ కాలజీ" విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఉచితమైనదికాదని పేర్కొన్నారు. నగరంలో తరగతుల ప్రారంభం అయినా ఇంటర్ మీడియెట్ తరగతులు ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ధేశంగా లేదు.

నిర్దాక్షిణ్యంగా, నిర్దయగా, బహిరంగంగా విరాళాలు వసూలుచేస్తూ పేద్ద అమ్ముకుంటున్న ప్రైవేటు కళాశాలల యజమానులను విదారించగా, ప్రభుత్వ నిబంధనావళి అమలుచేయకపోవడంవల్లనే తాము అలా చేయకతప్పడంలేదని పేర్కొన్నారు.

తమకు రెండువేల రూపాయలు రావలసివుండగా, మున్నది వేల రూపాయలు మాత్రమే ప్రభుత్వంనుంచి లభించినట్లు శ్రీమతి సత్యమ్మ నరసింహారావు కళాశాల పాలకవర్గం అధ్యక్షుడు శ్రీ డి. వి. రంగారావు పేర్కొన్నారు.

కేవలం అధ్యాపకుల జీతాలకే నెలకు పాతిక వేల రూపాయలు అవుతుండగా, కళాశాల భవనాల అద్దెకు డబ్బు ఎక్కడ తేవాలని శ్రీ రంగారావు ప్రశ్నించారు.

గ్రాంటు ఇవ్వని విషయం ఉన్నత విద్యాధికారి శ్రీ ఎం. వి. రాజగోపాల్ విదారించగా "మీమీందండి! ఇలాంటి ప్రశ్నలకు నేను సమాధానాలు ఇవ్వ"నన్నారు.

కారణాలు ఎన్నైనప్పటికి, ఎన్నయినప్పటికీ, ప్రభుత్వ విప్పహాయిదైన ఖరీ, ప్రైవేటు కళాశాలల యాజమాన్య వర్గాల "కాబూలీ" మనస్తత్వం, ఈ సంవత్సరం నగరంలో వేలాదిమంది విద్యార్థులు తమవుల చాలించుకొనవలసిన పరిస్థితిని సృష్టించి, విద్యార్థి సంరక్షకులలో తీవ్రమైన ఆందోళనను కలిగిస్తున్నది.

నర్మదా నదీ జలాల ఒప్పందం

కేంద్ర మాజీ మంత్రి హర్షం

న్యూఢిల్లీ, జులై 23— నర్మదా నదీ జలాల వివాదంపై కుదిరిన ఒప్పందంపట్ల కేంద్ర మాజీ కార్మిక మంత్రి శ్రీ జైశుఖ్‌లాల్ హాథీ హర్షం వెలిబుచ్చారు.

ప్రధాన సమస్యలు ప్రధాని పరిష్కారానికి వదిలిపెట్టడం ఆహ్వానించదగ్గ పరిణామమని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్ ముఖ్యమంత్రులు చేసిన విజ్ఞప్తులపట్లకూడా ఆయన హర్షం వెలిబుచ్చారు.

వెనుకబడిన వర్గాల సంక్షేమానికి కొత్తదృక్పథం

రాష్ట్రాల మంత్రుల సభలో శ్రీ హసన్ ఉద్బోధ

న్యూఢిల్లీ, జులై 23—

అస్పృశ్యతను నిర్మూలించి, ప్రగతి ప్రయోజనాలు వెనుకబడిన వర్గాలకు సమకూరేటట్టు చూడడంలో ప్రభుత్వానికి తోడ్పడడానికి స్వచ్ఛంద సంఘసేవకులను, ముఖ్యంగా గ్రామప్రాంతాలలోని మహిళా కార్యకర్తలను పూర్తిగా సమీకరించాలని నేడు కేంద్ర విద్య, సాంఘిక, సంక్షేమ శాఖల మంత్రి శ్రీ నూరుల్ హసన్ విజ్ఞప్తి చేశారు.

వెనుకబడిన తరగతుల, సాంఘిక వంచిత శాఖల రాష్ట్ర మంత్రుల సమావేశానికి శ్రీ నూరుల్ హసన్ ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సమావేశం నేడిల్లా కొనసాగుతుంది.

దేశంలో అస్పృశ్యతను రాజ్యాంగం ద్వారా నిషేధించింది. దాన్ని అతిక్రమించిన వారిని శిక్షించడానికి శాసనాలు చేసినప్పటికి అది దురాచారం కొనసాగుతూనే వుందని శ్రీ హసన్ అన్నారు.

ఇట్టి దురాచారాన్ని నిర్మూలించడంతో పాటు, సమాజంలో దుర్బల వర్గాల దైన్య స్థితినుకూడా తొలగించడానికి మానవ దృక్పథాన్ని అవలంబించాలని ఆయన ఉద్బోధించారు.

వెనుకబడిన వర్గాల సంక్షేమాన్ని, సాంఘిక భద్రతను సమకూర్చే కార్యక్రమాన్ని కొన్ని రాష్ట్రాలలో ప్రత్యేకమైన పరిపాలన శాఖలకు అప్పగించకపోవడం కోటీయమని శ్రీ హసన్ వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమాన్ని నిర్వహించే బాధ్యత తమ వేర్వేరు శాఖలకు అప్పగించిన కారణంగా ఆశించినంత అభివృద్ధిని సాధించలేక పోయినట్లు ఆయన తెలిపారు.

వేర్వేరు పరిపాలన శాఖల సమన్వయ సంఘాలను ఏర్పాటుచేయడంద్వారా ఇటి పరిష్కారాన్ని అధిగమించాలని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలోని సంబంధిత శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

శ్రీ యాజ్జిక్ మృతిపట్ల శాసనమండలి సభ్యుని సంతాపం

హైదరాబాద్, జులై 23— గుజరాత్ కిసాన్ నాయకుడు శ్రీ ఇందూలాల్ యాజ్జిక్ మృతితో దేశం అత్యంత ఉదాత్తమైన వ్యక్తిని కోల్పోయిందని రాష్ట్ర శాసనమండలి సభ్యుడు శ్రీ అజ్జల్ రహమాన్ ఖాన్ ఒక సంతాప ప్రకటనలో పేర్కొన్నారు.

ఆలోచనలలో తప్ప, సిద్ధాంతాలలో విభేదాలు లేని

అమెరికన్ రాజకీయ పక్షాల తీరు తెన్నులు

ప్రపంచంలో రాజకీయపార్టీలు లేనిదేశం అంటూ ఈ కాలంలో వుండదు. అయితే, ఈ పార్టీలనేవి కొన్ని దేశాలలో కొన్నికొన్ని వస్తువులలో పని చేస్తుంటాయి. కొన్ని దేశాలలో రాజకీయ పక్షాలే ప్రజలపై నియంత్రత్వాధికారాలుచెలాయిస్తుంటాయి. కాగా, మరి కొన్ని దేశాలలో రాజకీయ పార్టీలు సాంఘిక, రాజకీయఉద్యమాలు ప్రజలపక్షాన నిర్వహిస్తుంటాయి.

అమెరికాలో రాజకీయ పార్టులు ఈ రెండవ తరహా పద్ధతిలో ప్రజల ప్రయోజనాల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తుంటాయి. అమెరికన్ ప్రజలు ప్రభుత్వ కార్యకలాపాలను అదుపుచేయడానికి రాజకీయ పార్టులు వారికి సాధనసంపాయంగా వుంటాయి.

అమెరికాలో అంతిమ రాజకీయ అధికారం ప్రజల చేతులో వుంటుంది. వోటుద్వారా ప్రజలు ఈ అధికారాన్ని చెలాయిస్తారు. సాధక, రాష్ట్ర, జాతీయ ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణను ఉన్నతాధికారులు ప్రజలు ఎన్నుకొంటారు.

ప్రజాస్వామ్యవిధ్యంగల ప్రజాస్వామ్యానికి మూలాధారమైన ఈ ఎన్నికల పద్ధతికి వ్యవస్థితమైన రాజకీయ పక్షాలు సమర్థ పాధనాలుగా ఉపకరిస్తాయి.

అమెరికా రాజకీయ వ్యవస్థలో ప్రధానంగా రెండు రాజకీయ పార్టీలున్నాయి. డెమొక్రాటిక్ పార్టీ, రిపబ్లికన్ పార్టీ అనే ఈ రెండు పార్టులు దాదాపు అమెరికా దేశం ఏర్పడిన నాటినుంచి వున్నవనే చెప్పవచ్చు. ఈ రెండుపార్టీలు క్రమేణా ఇప్పటి రూపాన్ని సంతరించుకొన్నాయి. 1828 లో డెమొక్రాటిక్ పార్టీ, 1860 లో రిపబ్లికన్ పార్టీ ఏర్పడాయి.

తదుపరి కాలంలో దాలా చిన్నచిన్న మూడవ పార్టులు అవతరిస్తూ అంతరిస్తూ వచ్చాయి. మొత్తం మీద వాటిలో ఏ ఒక్కటీ అమెరికా ప్రజలను ఆకర్షించలేకపోయింది.

ఇలా రెండు పార్టులో దేనికో ఒకదానికి కట్టుబడి వుండడమనే అధారం మౌలికంగా వారి క్రియాశీల దృష్టికి కార్యాచరణ. ఇలా రెండు పార్టులు సమజ్జీలుగా వుండడంచేత అధికారంలో వున్న పార్టీ ఆ అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా నిగ్రహించడానికి అవకాశం ఏర్పడుతున్నది.

అనేక చిల్లరమల్లర పార్టీలు అవహేళనమైనవి వుండడంకంటె రెండే బలమైన పార్టీలు వుండడం మంచిదని అమెరికన్ ప్రజలు భావిస్తారు.

ప్రస్తుతం వున్నవి రెండే పార్టులు గనుక, ఒకటి అధికారంలో వుంటే, మరొకటి ప్రతిపక్షంలో వుంటుంది.

అధికారంలో వున్న పార్టీ అధికారాన్ని విచ్చలవిడి కొనడానికి కృషి చేస్తూ వుంటుంది. కాగా, ప్రతిపక్షంలోవున్న పార్టీ అధికారాన్ని పట్టుకొనడానికి పని చేస్తుంటుంది.

అమెరికాలో ఈ రెండు ప్రధాన రాజకీయ పార్టులు ప్రజలలో నివిధ విభిన్నతరగతుల వారు బలపడుతుంటాయి. అంతేకాని, ఏ ఒక్క పార్టీ కూడా ఏకోన్ముఖంగా, బృందానికో మాత్రమే ప్రాతినిధ్యం వహించదు. అలా వర్గపు పేర్లు కూడా పెట్టుకొనవు.

ఈ రెండు పార్టులలో దేనికీ సిద్ధాంతబలం, పిడివాదం వంటి బంధాలు లేవు కనుక, ఈ రెండు పార్టుల మధ్య వాటి సాంఘిక, సిద్ధాంత ప్రజలలో విజయం భేదాలంటూ ఏమీలేవు. సిద్ధాంతం గాక, రాజకీయ అవసరాలనుబట్టి అభిప్రాయభేదాలంటూ వుంటాయి.

ఎప్పుడైతే రాజకీయపార్టుల మధ్య వ్యత్యాసాలు రాజకీయ యోగ్యప్రియాయాలు వుంటాయి. అయితే, ఆయా నిర్దిష్ట సమస్యల విషయంలో ఇవి ఆయా కాలమానపరిస్థితులనుబట్టి మారుతుంటాయి. వోటర్ల అభిప్రాయాలనుబట్టి పార్టులు ఆయా సమస్యలమీద తమ వైఖరులను మార్చుకొంటూ వుండడం తప్పదు.

అందువల్ల, ఈ రెండు పార్టులు ఇంతకాలంగా మనుగడలుతున్నాయనాలి. చిన్న చిన్న పార్టులు చేసిన అనేక ప్రతిపాదనలను పెద్ద పార్టీలు తమవిగా చేసుకొంటూ వుండడం అందువల్లనే ఆ విధంగా వోటర్లు తమవైపుకు ఆకర్షించి, ఆ చిన్న పోటీదార్లను రంగంనుంచి తొలగించివేయడం జరుగుతూ వుంటుంది.

అయితే, ఈరెండు పార్టీల వ్యవస్థ అంటే అట్టుడుకుతూ మరొకపార్టీకి స్థానం లేదని కాదు. మూడవపార్టీ అభ్యర్థి ఎవరైనా ఈ రెండు పార్టీల అభ్యర్థులతో పోటీ చేయదలిస్తే ఎవ్వరూ అవలేదు. అమెరికా ఎన్నికల చరిత్రలో ఇటువంటి అభ్యర్థులు ఎందరో ఎన్నికలలో పోటీ చేసిన సందర్భాలున్నాయి. అయితే వోట్లు ఇంతవరకు కీలకంగా ఈ రెండు పార్టులలో దేనినో ఒకదానినే పరిరక్షించడం జరుగుతున్నది.

కాలమాన పరిస్థితులకు తగినట్లు విధానాలను సర్దుబాటు చేసుకొనగలగడం అనేది ముందెన్నటికంటె ఈనాడు అమెరికాలో ఒక రాజకీయపార్టు జయప్రదంగా మనదానికి ముఖ్యాంశంగా వుంటున్నది. ఎందుకంటే వోటరు పార్టులవల్ల చూపే అభిమానంలో ముఖ్యమైన మార్పు వస్తున్నది.

గత 30 సంవత్సరాల కాలంలో అమెరికాలో వచ్చిన తీవ్రమైన ఆర్థిక, సాంఘిక మార్పులు వోట్ల సరళిని మార్చివేశాయి. అనాదానంగా వస్తున్న పార్టు అభిమానాలు, ఏదో ఒక పార్టీనే అంటిపెట్టుకొని వుండే పాత అలవాట్లు ఇప్పుడు గిర్రోలుతున్నాయి. మత జాతి, భౌగోళిక వర్గాల ప్రభావాలు తగ్గుతున్నాయి.

పరిణామం అంటే అమెరికన్ వోట్లలో హెచ్చు మంది—ఈ పార్టి ఎన్నికల్లో ఈ సంఖ్య 25 శాతం వరకు వుండవచ్చునని అంచనా. ఏ పార్టీకి అంటిపెట్టుకొనివారు వున్నారు. కాబట్టి "ఇండిపెండెంటు" వోట్లు మని చెప్పుతున్నారు.

రిపబ్లికన్లను "కన్సర్వేటివ్" అని, డెమొక్రాట్లను "లిబరల్" అని అనడం ఒక సంప్రదాయంగా వస్తున్నది. ఈ పేర్లు సహేతుకమైనవి కాదు. ఇండిపెండెంట్ వోట్ల దృష్టిలో ఈ మాటలకు అర్థంలేదు. అభ్యర్థి ఎటువంటి వ్యక్తి, సమస్య లేమిటి, అనేది వారికి కావలసింది.

ఏ రాజకీయ పార్టీకైనా ముఖ్యం ఎన్నికలలో విజయం సాధించడమే. ఇందుకోసం ప్రధాన రాజకీయ పార్టులు రెండూ నిరంతరం పోటీ పడుతుంటాయి.

అమెరికా రాజకీయ వ్యవస్థలోని పుష్టి అదేనేనని పున్నది. ప్రజాస్వామ్యం పనిచేయడానికి ఇది అవసరం. వచ్చే సంవత్సరం ఎన్నికలలో ఈ స్పర్థ, ఈ పోటీ కార్యరూపం అందుకుంటుంది.

అయితే, ఒక్క విషయమాత్రం మరచిపోరాదు. అమెరికా రాజకీయాలలో పోటీ అనేది ఆలోచనల మధ్యనేగాని, సిద్ధాంతాల మధ్యకాదు. అమెరికన్ రాజకీయ ప్రజాస్వామ్యం అనేది ప్రధానంగా రెండు పార్టులు అవలంబించే విధానం, కాగా, ఎవరాం విషయంలోనే వారి భేదాలు.

ఉపఖండంలో వాస్తవ పరిస్థితి: ఆఫ్రికన్ దేశాల అవగాహన

18 రోజుల విదేశ పర్యటన ముగించుకొని స్వదేశం తిరిగిరాగానే శ్రీ స్వర్ణసింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, జులై 23—

భారత ఉపఖండంలోని పరిస్థితిని పశ్చిమ ఆఫ్రికా దేశాలు, ఈజిప్టు అవగాహన చేసుకొన్నవని, స్వతంత్ర దేశంగా బంగ్లాదేశ్ అవతరణను ఆమోదించాయని విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నేడిక్కడ చెప్పారు.

18 రోజులపాటు కొన్ని పశ్చిమ ఆఫ్రికా దేశాలు, ఈజిప్టు, పోలెండ్, బ్రిటన్ దేశాలలో పర్యటించి స్వదేశం తిరిగివచ్చిన సందర్భంలో వార్తాకథనాలకు మాట్లాడుతూ ఉపఖండంలో వాస్తవిక పరిస్థితిని అర్థం చేసుకున్నారని, ఆ తదుపరి పర్యటించిన దేశాలలో గుర్తించారని, ఆ తదుపరి పర్యటించిన దేశాలలో గైకొనగలరని ఆయన అన్నారు.

శ్రీ స్వర్ణ సింగ్ వెనెజులా, లైబీరియా, సియెరాలియోన్, గినియా, నైజీరియా దేశాల పర్యటనలో స్వదేశం తిరిగివస్తూ విన్న కథనాలలో అగాడు ఆయన పరిస్థితి కూడా పంచ ర్యంగనే వుంది కాని, ఆ ప్రయాణం లాభదాయకమే అయింది అని ఆయన అన్నారు.

ఈ దేశాలన్నింటిలోను శ్రీ స్వర్ణసింగ్ అయాదేశాల అధ్యక్షులతోను, ప్రధానులతోను విదేశాంగ మంత్రులతోను అంతర్జాతీయ పరిస్థితి గురించి ముఖ్యంగా ఉపఖండంలో పరిస్థితి గురించి ద్వైపాక్షిక సంబంధాల గురించి చర్చలు జరిపారు.

ఉపఖండంలో కొత్తగా ఏర్పడిన పరిస్థితిని సీమాంతరాల్లో పరిణామాన్ని మంచి పరిణామంగా ఆ దేశాలు భావిస్తున్నట్లు శ్రీ స్వర్ణసింగ్ చెప్పారు.

పశ్చిమ ఆసియా

పశ్చిమ ఆసియాలో కూడా పరిస్థితి గురించి తాము ఉపన్యాసాలతో చర్చించామని, అక్కడ పరిస్థితి ఇంతకన్నా ఘోరంగానే వున్నదని శ్రీ స్వర్ణసింగ్ చెప్పారు. అక్కడ పరిస్థితిలో ప్రతిపంథకు కదలిక అయిన అన్నారు. కాగా, మొత్తంమీద పరిస్థితి ఉద్రిక్తంగా వున్నదని విదేశాంగ మంత్రి చెప్పారు.

ఆఫ్రికన్ రాజ్యాల సమైక్య పాధనాసంస్థ ప్రధానమైనదని పరిష్కరించుకొనవచ్చునని ఆశాభావాన్ని వ్యక్తంచేసినదని శ్రీ స్వర్ణ సింగ్ అన్నారు.

అంగోలా, మొజాంబిక్‌లలో స్వాతంత్ర్య యోధుల మధ్య సమైక్యాన్ని పాదింపజేయడంలో ఆఫ్రికన్ రాజ్యాల సంస్థ విజయం సాధించవచ్చని ఆయన పున్నారు.

ఆఫ్రికన్ దేశాలు తమ ఆర్థికాభివృద్ధికి కృషిచేస్తున్నవని, ఇండియాలో అనుసరిస్తున్న పారిశ్రామిక అభివృద్ధివల్ల ఆ దేశాలు అనుసరించి చూపుతున్నవని ఆయన అన్నారు.

ఆర్థిక, సాంకేతిక రంగాలలో పరస్పర సహకారానికి పెక్కు మార్గాలను పన్నాయని ఆయన చెప్పారు.

నైజీరియా పరిస్థితి

నైజీరియాలో పరిస్థితి రాజకీయంగాను, ఆర్థికంగాను కూడా ప్రోత్సాహకరంగా వున్నదని శ్రీ స్వర్ణసింగ్ అన్నారు. వివిధ వర్గాల ప్రజలమధ్య సామరస్య వాతావరణం కావలసివున్నదని తెలియజేశారు.

కయిరోలో చర్చలు

కయిరోలో ప్రెసిడెంట్ సాదాత్ ప్రధాని విదేశాంగ మంత్రులతో ఈజిప్టు ఇండియాలకు పంపించిన పెక్కు సమస్యలపై చర్చలు జరిపినట్లు చెప్పారు. ఈ చర్చలలో అంతర్జాతీయ పరిస్థితి, త్వరలో జరుగనున్న అలీన దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం ప్రస్తావనకు వచ్చినట్లు ఆయన తెలియచేశారు.

అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం భవిష్యత్తు

వియత్నాంలో అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం భవిష్యత్తును గురించి పోలిష్ నాయకులతో తాను చర్చలు జరిపినట్లు శ్రీ స్వర్ణ సింగ్ చెప్పారు.

అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం సహాధ్యక్షులలో పోలెండ్ ఒకటి.

సిమ్లా ఒప్పందం అమలులో పాకిస్తాన్ నిజాయితీ

చర్చలద్వారా వెల్లడికాగలదని శ్రీ టి. ఎన్. కౌల్ వివరణ

న్యూఢిల్లీ, జులై 23— పాకిస్తాన్ వేసవి సెలవుల్లో ఉన్నప్పటికీ ఉన్నప్పటికీ కూడా, సిమ్లా ఒప్పందం అమలులో పాకిస్తాన్ మంచి చెడులను నిర్ణయించాలని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్ చెప్పారు.

ఉపఖండంలో నిత్య పరిస్థితిగురించి ప్రసంగిస్తూ, పాకిస్తాన్ వేసవి సెలవుల్లో కొందరి ప్రసంగాలు అసమంజసంగా కనిపిస్తున్నప్పటికీ, ఒప్పందం విషయం దానిని అమలుజరిపే తీరును బట్టి వుంటుందని ఆయన అన్నారు.

ఇండియా, పాకిస్తాన్ అసెంబ్లీలో చేసిన ప్రకటనల అధికార పాఠాలను తెప్పించి పరిశీలించగలదని ఆయన అన్నారు.

టిబెట్‌లో 22 వ తేదీ రాత్రి 10.14 గంటలకు భూమి కంపించినట్లు ఢిల్లీలోని వాతావరణ పరిశోధన సంస్థ తెలిపింది.

"యుద్ధఖైదీలకు అన్ని సౌకర్యాలు కల్పించాం"

పాకిస్తాన్ మాజీ సైనికాధికారి నియాజి వెల్లడి

న్యూఢిల్లీ, జులై 23— "యుద్ధ పాకిస్తాన్‌లో ... జరిగిపోవలసిందిగా మాకు ఆదేశాలు అందాయి" అని ప్రస్తుతం బంగ్లాదేశ్ ... పాకిస్తాన్ మాజీ సైనికాధికారి లెఫ్టినెంట్ జనరల్ ఎ. ఎ. కె. నియాజి లాహోర్‌లోని తన మిత్రులకి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

తన మిత్రులకి లేఖ రాసే సమయంలో 1972 ఎప్రిల్ 23 వ తేదీన కియాజి ఈ లేఖ వ్రాశారు. ఆ లేఖను ఇటీవల ఇస్లామాబాద్ పత్రికలు ప్రచురించాయి.

ఇండియాలో పాకిస్తాన్ యుద్ధ ఖైదీలను చక్కగా చూసుకున్నారని అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థ పంపిన ప్రతినిధులు కూడా నియాజి దృష్టికి తీసుకువచ్చారు. ఉన్నత పదవికాధికారులందరూ ఒకే జైలులో వున్నారని ఆయన చెప్పారు.

ప్రాణులకు అన్ని అవకాశాలు కల్పించారని, ఎక్కువ కాలాన్ని కొరాన్ పఠనంలో గడుపుతున్నామని ఆయన అన్నారు.

నదీజలాలకు సంబంధించిన విభేదాలు

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రుల చర్చలు

న్యూఢిల్లీ, జులై 23— తమ పరిహారులలోని నదీజలాల ప్రాజెక్టులకు సంబంధించి అంతర్రాష్ట్ర వివాదాల గురించి ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రులు కేంద్ర విద్యుదుత్పత్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావుతో చర్చలు జరిపారు.

ఈ సంగతిలో ఒకటి రెండు రోజులలో ఒప్పందం కుదరవచ్చునని డాక్టర్ రావు చెప్పారు.

నాగార్జున భూములకు 18 ఎకరాల పరిమితి

మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినదట

బొంబాయి, జులై 23— మహారాష్ట్ర ప్రభుత్వం, కాలవద్వారా సాగుఅయ్యేటట్టయితే 18 ఎకరాలుగా, మెట్ట భూములపై 54 ఎకరాలుగా పరిమితి విధించినట్లు తెలుస్తున్నది.

కాలవ ప్రాంతాలలోని దాపుల్కింద సాగుభూములకు 21 ఎకరాల పరిమితి విధించారట. మిగిలిన ప్రాంతాలలోని దాపుల్కింద భూములను మెట్టభూములుగా పరిగణించి 54 ఎకరాల పరిమితి నిర్ణయించారని తెలుస్తున్నది.

ఈ నిబంధనలు ఇప్పుడు రూపుదిద్దుకుంటున్న భూతమాల పరిమితి వివరణ బిల్లులో పొందుపరచబడినట్లు తెలుస్తున్నది.

ఇండియన్ బ్యాంకి హైదరాబాద్‌శాఖ ప్రగతి

హైదరాబాద్, జులై 23— హైదరాబాద్‌లోని ఇండియన్ బ్యాంక్ శాఖవారు దేశంలో బ్యాంకింగ్ పరిశ్రమ జాతీయకరణ మూడవ వార్షికోత్సవాన్ని గత బుధవారంనాడు నిర్వహించారు.

ఈ శాఖలో ఎకౌంటుగా పనిచేసి పెరుగుతున్న శ్రీ సి. గోపాలకృష్ణమూర్తి, కొత్త ఎకౌంటుగా వచ్చిన శ్రీ ఎం. కృష్ణమూర్తి ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఇంతవరకు ఈ ప్రాంతి అయిదు లక్షల రూపాయలతో 26 మంది నిరుద్యోగులకు సహాయపడినట్లు, 30 లక్షల రూపాయలతో సుమారు 70 వర్తకులు ప్రవేశపెట్టినట్లు తెలియజేశారు.

గ్రామీణ ప్రాంతాలలో సహా రాష్ట్రంలో ఇండియన్ బ్యాంకుకు 45 శాఖలు వున్నాయి.

దేవాజిల్లా పేకరణను మించి దనం అప్పుగా ఇవ్వడం రాష్ట్రంలో ఈ బ్యాంకు ప్రత్యేకత.

నిజామాబాద్ ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థినుల సంఘం

నిజామాబాద్, జులై 23— నిజామాబాద్ ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థినుల సంఘానికి ఇటీవల ఎన్నికలు జరిగాయి. ఈక్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ప్రెసిడెంట్ కుమారి మునీరా, హెడ్ గర్ల్: కుమారి అప్సారీ, వైస్-ప్రెసిడెంట్: కుమారి సునంద, కార్యదర్శి: కుమారి కె. వి. విజయలక్ష్మి, సహాయ కార్యదర్శి: కుమారి అసియా సుల్తానా, కోశాధికారి: కుమారి డి. రాజ్యలక్ష్మి.

జనవాక్యం

జల్లేరు వాగుమీద వంతెన అవస్యకత

పశ్చిమగోదావరి జిలా జంగారెడ్డిగూడెం — అశ్వారావుపేట మధ్య తూర్పువాయి సమీపాన "జల్లేరు" కొండవాగు మెయిన్ రోడ్డు మీదుగా ప్రవహిస్తున్నది. వర్షాకాలంలో ఈ వాగు ఉధృతంగా రావడంవలన అమ్మలు, లారీల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతున్నది.

ఈ వాగు గట్టుకొంది లగ్గిలిపోవడంచేత హైదరాబాద్, ఖమ్మం, భద్రాచలం వెళ్ళే బాసులు ఏలూరు, విజయవాడ మీదుగా చుట్టుతిరిగి వెళ్ళవలసి రావడంవలన ప్రయాణికులు, వర్తకులు అనేక వ్యయప్రయాసలకు గురవుతున్నారు.

ఇటీవల ఈ వాగులో వే బియ్యం లారీ కూడా కొట్టుకు పోయినది.

ఈ "జల్లేరు" వాగుమీద వంతెన నిర్మించవలసిన అవస్యకత ఎంతగానో ఉంది. నిర్మించవలసినదిగా పశ్చిమగోదావరి జిల్లా ప్రయాణీకుల సంఘం తరపున కోరుతున్నాను.

కేశిరాజు వెంకటరమణారావు,
గజపతిపురం కొప్పూరు తాలూకా.

విజయవాడ రోడ్ల దుస్థితి

విజయవాడలోని రోడ్లన్నీ దాదాపు శిథిలావస్థలో వున్నాయి. ఎక్కడ చూచినా పెద్ద పెద్ద గోతులు. ముఖ్యంగా వర్షాకాలంలో వర్షపు నీరంతా ఆ గోతులలో నిల్వవుంటి ప్రయాణీకులకు ఎంతో అంతరాయాన్ని కలిగిస్తున్నాయి.

రాత్రులందు నడిచే పాదచారులు అవస్థలు వర్ణనాతీతం. ఎక్కడ గోతులువున్నాయో తెలియక పొరపాటున తొంగలో పెడుతోంటే అమాంతం నీళ్ళతో, బురదతో నిండిన గోతులలో పడిపోవలసిందే.

దాదాపు ముఖ్యమైన వీధులన్నీ ఇదే పరిస్థితిలో వున్నాయి. ఇక చిన్న చిన్న సందులు పంగతి చెప్పనవసరం లేదు.

వర్షపు ప్రాంతాలలో రోడ్లన్నీ వర్షపునీటికి బురదతో నిండిపోవడంచేత క్రిమికీటకాదులు పెక్కువై అయా ప్రాంతాలలో నివసించేవారికి ఆరోగ్యరంగాన్ని కలిగిస్తూ చికిలికి అంటువ్యాధులు వ్యాపించే పరిస్థితి దిగజారిపోయింది. దుర్గంధంతో అందరు ముక్కు మూసుకుని పోవలసివస్తున్నది. ఇలాంటి రోడ్లమీద నెళ్ళడం ప్రాణగండంగా వుంటున్నది.

ఈ గోతులతో నిండిన రోడ్లన్నీ సరిచేయడానికి అధికారులు ఆలోచిస్తూ వుంటారు. కాని, ఒక్కసారి పెద్దవర్షం కురవగానే మళ్ళీ మామూలుగా గోతులన్నీ ఇయటపడతాయి.

అధికారులు శ్రద్ధవహించి తగు పద్ధతి చర్యలను గైకొనగలరని, విటిని బాగుచేయించగలరని విశ్వసిస్తున్నాను.

తంగెళ్ల పాండురంగ శర్మ,
బోంబే మహల్, విజయవాడ—1.

స్వాతంత్ర్య యోధులకు గుర్తింపు

స్వాతంత్ర్యయోధులు అని నిరూపించి జైలుకెళ్ళినట్లు విచారణలోనూ విషయంలో అనేక చిక్కులు ఏర్పడినవి గాబట్టి కనీసం సారం ఈ యోధులు డిపెన్సు పెట్టుకొనక జైళ్ళకెళ్ళారు. అన్నము ఆంధ్ర మద్రాసు ప్రాంతాలు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో వున్నందున తిరుచునాపల్లి, రాయవేలూరు, కడలూరు, జార్జి జైళ్ళకు అప్పటి మద్రాసు స్వాతంత్ర్య యోధులను పంపారు. వేలు ఆంధ్ర, తమిళవాడు, మైసూరు రాష్ట్రాలుగా విభజింపబడినవి. తమిళవాడు జైళ్ళకు సర్టిఫికేట్లకోసం వ్రాసి రెండు సంవత్సరాలైనా జవాబులు రాలేదు, కొన్ని జైళ్ళనుంచి రికార్డు కనిపించలేదని జవాబులు వచ్చినవి.

ఉత్తరప్రదేశ్‌లో ఇలాగే జరగగా, ఆ రాష్ట్ర మంత్రులు స్వాతంత్ర్య సమరాలలో చికాకులు పనిచేసిన వయోధికులైన కాంగ్రెసు నాయకులు పరిశీలించి చేసి పరిష్కారంచేయడం ఇత

సర్వీసు ప్రాంతీయకరణ

(1 వ పేజీ తరువాయి)

ప్రభుత్వం పరిశీలనకు రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదనలు పంపేటు ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించినప్పటికి, ఆ ప్రతిపాదనలను పూర్తిచేసి ఈపాటి ఉద్యోగుల సంఘానికి తెలియజేయాలని అంటూ ఏర్పడినప్పటికి ముల్కీ నిబంధనలు మన్పింకోర్టులో విచారణలో వున్నప్పటికి. దానితో నిమిత్తం లేకుండా ఈ క్రింది పథకాన్ని అమలుపరచాలని తెలంగాణా ఎం. జి. ఓ. ల సంఘం కోరుతున్నదని ఆయన అన్నారు.

"అన్ని డైరెక్టరి కార్యాలయంలోను సెక్రటేరియట్ శాఖలలోను అధికారులు వరకు (అధికారికి వర్తించును) నిర్వహణ ప్రాంతీయకరణ జరగాలి.

"ప్రతిశాఖలోను 1956 నవంబర్ ఒకటవ తేదీన వున్న స్థితి ప్రకారం నిర్ణయించి వర్గంవారీగా క్యాడర్ సంఖ్యను నిర్ణయించాలి.

"1956 నవంబర్ ఒకటవ తేదీ తరువాత ప్రతి శాఖలోను సృష్టించిన ఉద్యోగాలను వర్గంవారీగా ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు 2:1 దామాషాలో కేటాయించాలి.

"అస్తవ్యస్తంగా 1956 ప్రమోషన్ నిరాకరించబడిన తెలంగాణా ఉద్యోగులకు ఆరేళ్ల ప్రమోషనం కూడా కల్పించి, పాత తేదీనుంచి అమలులోకి వచ్చేటట్లుగా ప్రమోషన్లు ఇవ్వడంద్వారా తెలంగాణా ప్రాంతం ఉద్యోగాలన్నింటిని నిర్వర్తించేయాలి.

"అయా ప్రాంతంలోవున్న మిగులు నిల్వలు, తగినన్ని అదనపు ఉద్యోగాలు కాని, పరిమితి మించిన ఉద్యోగాలు కాని సృష్టించాలి" ఇంకను తక్కువ ప్రయోజనం కలిగించే ఎటువంటికాన్ని అయినా తెలంగాణా ఉద్యోగు- అంగీకరించరని శ్రీ రామకృష్ణారెడ్డి చెప్పారు.

ఇంతకాలంగా ఆంధ్ర ఉద్యోగులకే అన్యాయం జరుగుతున్నట్లు ఆంధ్ర ఉద్యోగుల సంఘం నాయకులు ఆరోపించడం విచిత్రంగా వున్నదని, ఆంధ్రప్రదేశ్ అవతరణ నాటినుంచి తెలంగాణా ఉద్యోగులకే అన్యాయం జరిగిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా బాహాటంగా అంగీకరించాయని 1969 లో తెలంగాణాలో జరిగిన ఆందోళన ఇందుకు నిదర్శనమని అంటూ ఆంధ్ర ఉద్యోగులకు అన్యాయ జరిగితే అక్కడ ఎందుకు ఇంతకాలం ఆందోళన జరగలేదని శ్రీ రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు.

సహకార శాఖ కూడా తెలంగాణా ఉద్యోగులకు అన్యాయం జరిగిందని అయిన వివరించారు.

పెక్రటేరియట్, మార్కెటింగ్, అటవీ పబ్లిక్ వర్క్స్, రెవిన్యూ శాఖలు విద్యుచ్ఛక్తి లోను, ఇంకా శాఖలలో తెలంగాణా ఉద్యోగులకు జరిగిన అన్యాయాలను అయిన వివరించారు.

ఈ నెల 16 వ తేదీన ఆంధ్ర ఉద్యోగుల సమన్వయ సంఘం ప్రతినిధులు ఒక వినతిపత్రం గవర్నర్ చేసిన ప్రకటనను అందిస్తూ శ్రీ రామకృష్ణారెడ్డి పైవిధంగా చెప్పారు.

1971 డిసెంబర్‌లో మాజీ మంత్రి శ్రీ జె. చొక్కారావు, సాంఘిక విద్యా శాఖ మంత్రి శ్రీ ఎ. మదన్ మోహన్, శాసనసభ్యులు శ్రీ ప్రభాకరరావు సమక్షంలో సర్వీసుల ప్రాంతీయకరణ గురించి ముఖ్యమంత్రి ఎర్పాటుచేసిన ఒక సమావేశంలో ఈ క్రింది మూడు రంగాలపై ఇరు ప్రాంతాల ఉద్యోగుల ప్రతినిధులు ఒక అంగీకారానికి వచ్చినట్లు శ్రీ రెడ్డి చెప్పారు.

"రాష్ట్రపతి ఉత్తరువు, పెక్రటేరియట్ శాఖలలో 1956 నవంబర్ ఒకటవ తేదీ వున్న స్థితి ప్రకారం ఆంధ్ర, తెలంగాణా ప్రాంతీయ క్యాడర్ సంఖ్యను నిర్ణయించాలి.

"ఆ తరువాత మంజూరైన ఉద్యోగాలను 2:1 దామాషాలో కేటాయించాలి.

"ఉభయ ప్రాంతాల క్యాడర్ సంఖ్యను నిర్ణయించిన తరువాత శాఖాధిపతులు, ప్రభుత్వ కార్యదర్శులను మినహాయించి నిల్వలకు తగినన్ని పరిమితికి మించిన ఉద్యోగాల సంఖ్యను నిర్ణయించే నిమిత్తం ఆంధ్ర, తెలంగాణా ఉద్యోగుల వివరాలను తయారుచేయాలి.

"తెలంగాణానుంచి ఆంధ్రప్రాంతీయులను, ఆంధ్రనుంచి తెలంగాణా ప్రాంతీయులను వారి వారి ప్రాంతాలకు వారిని బదిలీ చేసి, తద్వారా ఎన్నడే ఖాళీలో ఆ ప్రాంతంలో వారినే నియమించాలి.

ముఖ్యమంత్రి ఉభయ ప్రాంతాల ఉద్యోగులు అంగీకరించిన పథకాన్ని ఏమి నెరవేరగలదిన ప్రభుత్వం అమలుపరచలేదని ఇది దాదాపుగా తెలంగాణా ప్రాంతాలకు అంధ్రులను మాత్రమే ప్రమోట్ చేసే పంపుతున్నారని ఆయన ఆరోపించారు.

తెలంగాణా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికార సంఘం వున్నదని. ఆంధ్ర ఉద్యోగులకు దిక్కులేదని ఆంధ్ర ఉద్యోగుల ప్రతినిధులు చేసిన విమర్శను శ్రీ రామకృష్ణారెడ్డి ఖండిస్తూ, ఉన్నతాధికార సంఘం నిర్ణయాలన్నింటిని ప్రభుత్వం తిరస్కరించి ఇంకా అంధ్రులకే అన్యాయం ప్రమోషన్లు ఇచ్చినదని శ్రీ రామకృష్ణారెడ్డి ఆరోపించారు.

యక్షగాన వాచస్పతి శంకర నారాయణ శాస్త్రి మృతి

మంగళూరు, జులై 23— సుప్రసిద్ధ యక్షగాన వాచస్పతి బోలాది శంకర నారాయణ శాస్త్రి నిన్న ఇక్కడి 15 వ తేదీన మృతిచెందారు.

ఆయనకు భార్య, కలుగుర కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

స్వతంత్ర సింధు అవతరణకు పెద్ద ఎత్తున ఉద్యమం

బంగ్లా స్వాతంత్ర్య సమరం పథంలో తలపెట్టినట్టు సింధ్ నాయకుడు సయీద్ ప్రకటన

కరాచీ, జులై 23—

పాకిస్తాన్‌లో సింధిల దోపిడి నిర్మూలనకు దారితీయడానికి లేదా సింధుదేశ్ అవతరణకు బంగ్లాదేశ్ ఉద్యమం రీతిలో ఉద్యమ నిర్వహణలో నిమగ్నమై వున్నట్టు ప్రముఖ సింధు నాయకుడు శ్రీ జి ఎం. సయీద్ అన్నారు.

అవామీలీగ్ నాయకుడు ముజిబుర్ రహమాన్ ప్రతిపాదించిన ఆరు అంశాల పథకాన్నే ఆయనకూడా ప్రతిపాదించారు.

జె సింధ్‌ప్రంట్ నాయకుడు ఇక్కడి యు. ఎన్. ఐ. విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన అన్నారు.

పాకిస్తాన్ ప్రభుత్వం రక్షణ, విదేశ వ్యవహారాలు కలిగిన సమాఖ్యగా ఏర్పడినప్పటికి ఆ వ్యవహారాలే దూరాలని ఆయన అన్నారు.

బాల విప్లవాంతో అది తూచి మాట్లాడారు.

జి. ఎం. సయీద్ ద్విజాతి సిద్ధాంతానికి వ్యతిరేకి. అందువల్ల ఆయన పాకిస్తాన్ జైళ్ళలో 18 సంవత్సరాలు శిక్ష అనుభవించవలసివచ్చింది.

"ప్రస్తుత పరిస్థితులవల్ల మాకు అవసరం కలింది. ప్రస్తుతి ప్రభుత్వం కేంద్ర ఏ మాత్రం వుండకూడదు. ఈ ప్రభుత్వం మాతో రాజీకైనా రావాలి లేదా స్వతంత్ర సింధుదేశ్ అయినా అవతరించాలి" అని జైసింధ్ ప్రంట్ నాయకుడు స్పష్టం చేశారు.

ఆయన ఎర్పాటు చేసిన ప్రంట్ 1970 ఎన్నికలలో పాల్గొన్నది. అయితే ఇందులో నెలకొల్పిన పీపుల్స్ పార్టీ ఈ ప్రంటిను ఓడించింది. కాగా సయీద్ అనుచరులు వారిని ప్రకారం పీపుల్స్ పార్టీ ప్రంట్ పక్షమొదటగా వ్యవహరించింది దీనితో సయీద్ మరింత జైసింధ్ స్వతంత్రవాదంవైపుగా జైసింధ్‌ప్రంట్‌ను నడిపించారు.

సింధు అన్య ప్రాంతాలనుంచి వచ్చిన వారి పెత్తనాన్ని సయీద్ విరసించారు. కొన్ని సంవత్సరాలుగా కడిచిన ప్రభుత్వాల ప్రోత్సాహంతో ఈ పెత్తనం కొనసాగిందని ఆయన విమర్శించారు.

అన్యప్రాంతాలవారు సింధును వదలి వెళ్లాలని జైసింధ్ ప్రంట్ కోరుతున్నట్టు ఆయన ప్రకటించారు.

"వారు ఎక్కడనుంచి వచ్చారో అక్కడికి వెళ్ళాలి, లేదా వారిని మేము తరిమి వేయక తప్పదు" అని ఆయన స్పష్టం చేశారు.

సగం తూర్పు ప్రాంతంలో గల రెండింటిలో ఒకటి ఇంటిలో ఆయన వుంటున్నారు, ఇంటికి ఆయన వ్యయంగా సాయిర కావలా ఇటీవల దాడాండ్ కి. సందర్శనగా ఎర్పాటుచేసుకొన్నారు.

కొన్నివర్గాల అంచనా ప్రకారం కరాచీలోను హైదరాబాద్‌లోను సింధీకంటె ఉర్దు మాట్లాడే అన్యప్రాంతాలవారి సంఖ్య అధికంగా వుంది.

ఇటర్వ్యూ జరుగుతూ వుండగా ఆయన పక్షహితులొకరు కొందరు విద్యార్థులు ఆయనను చూడాలనుకుంటున్నట్టు చెప్పారు. అటు తరువాత ఆ విద్యార్థులతోపాటు జైసింధ్ ప్రంట్ ఉద్యమం యువకులు కూడా వచ్చారు. కొంచె పేపటికి అక్కడికి సుమారు 60, 70 మంది యువకులు చేరారు. వరసగా "జైసింధ్" అంటూ అరిచారు చేసుకొన్నారు వారింకా దైనందిన వ్యవహారాలకు తప్పించుకొనడానికి సమావేశమైనారు.

'పేట్రియట్' పత్రిక ఆరోపణలకు సమాధానం

పార్లమెంటులో ప్రకటనకు అనుమతించాలని ప్రధానికి శ్రీ హనుమంతయ్య విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 23— స్థానిక ఆంగ్ల దినపత్రిక "పేట్రియట్"లో తన పై "దురుద్దేశపూర్వకంగా చేసిన విమర్శలకు" సమాధానంగా పార్లమెంటులో ఒక ప్రకటన చేయడానికి అవకాశం కలిపించవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కేంద్రం మాజీ మంత్రి శ్రీ టి. హనుమంతయ్య కోరారు.

జులై 21 వ తేదీన ఆ పత్రికలో శ్రీ హనుమంతయ్యపై కొన్ని విమర్శలు వచ్చాయి.

బెంగుళూరునుంచి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి శ్రీ హనుమంతయ్య ఈ క్రింది టెలిగ్రాం పంపారు.

"ఆ ఆరోపణలలో నిజానిజాలు మీకు తెలుసు. పేట్రియట్ పత్రిక కమ్యూనిస్టు వ్యతిరేక సంఘం నిర్ణయాలన్నింటిని ప్రభుత్వం తిరస్కరించి ఇంకా అంధ్రులకే అన్యాయం ప్రమోషన్లు ఇచ్చినదని శ్రీ రామకృష్ణారెడ్డి ఆరోపించారు.

ధూకమతాల శాసనం

(1 వ పేజీ తరువాయి)

దాయిదాలలో వ్యవసాయం చల్లించడానికి అవకాశం కల్పిస్తాయి. మిగులు భూమి పంపిణీలో హరిజనులకు, షెడ్యూల్డు కులాలకు, తెగలకు చెందినవారికి ముందు ప్రాధాన్యత మిస్తారు.

మిగులు భూములను స్వాధీనం చేసుకొన్నవారు చల్లించే నష్ట పరిహారం కేంద్రాన్ని ఆర్థిక సహాయం కోరవలసిన మెరకు వుంటుందేమో సందే అన్నారు.

ఎదారి ప్రాంతాలలోను, కొండ ప్రాంతాలలోను భూమిని పరిమితి నిబంధనలలో అమలు రాష్ట్రం ముఖ్యమంత్రులు కేంద్రంతో సంప్రదించి నిర్ణయించవలసి వుంటుంది.

ఆహారోత్పత్తి తగ్గుదల

ధూకమతాల పరిమితి చట్టాన్ని అమలు జరిపిన తరువాత పెక్కు రాష్ట్రాలలో రైతులు భయపడుతున్నట్లుగా ఆహారోత్పత్తి తగ్గుతుందా అని ప్రశ్నించగా, ఉత్పత్తి పడిపోకుండా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు గైకొనగలవని శ్రీ ఫక్రుద్దీన్ చెప్పారు. వ్యవసాయ పరికరాలను చౌక ధరలకు సరఫరా చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు రూపొందించగలవని, అలా జరిగినప్పుడు ఆహారోత్పత్తి పెరుగుదల రేటు దెబ్బతినబోదని ఆయన అన్నారు.

ధూకమతాల పరిమితి కానూనుల విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ధోరణి, ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చించిన "పేర్కొనగా, కర్మాహమాలు" గానూ జరిగాయని శ్రీ ఫక్రుద్దీన్ చెప్పారు.

తమ రాష్ట్రం ధూకమతాల పరిమితి కానూన్ల వివరించడానికి తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి అంగీకరించారని శ్రీ ఫక్రుద్దీన్ చెప్పారు.

ధూకమతాల పరిమితికి భార్య భర్త, ముగురు మైనర్ పిల్లలను యూనిట్‌గా పరిగణించడం జరుగుతుందని. అయిదుగురికి మించి సభ్యులుగల కుటుంబానికి అదనపు భూమిని అనుమతిస్తారని. అయితే మొత్తం కమతాల, కుటుంబానికి నిర్ణయించిన పరిమితికి రెట్టింపును మించరాదని ఆయన అన్నారు. కుటుంబం మేజర్ కమాండులను ప్రత్యేక యూనిట్లుగా పరిగణిస్తారు.

ముఖ్యమంత్రుల సమావేశానికి అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎ. బ్రహ్మానందం, కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే, వ్యవసాయశాఖ పోట మంత్రి శ్రీ ఎ. పి. సింగ్ హాజరైనారు.

తమిళనాడులో ధూకమతాల పరిమితి తగ్గింపుకు యోచన

తమిళనాడులో అయిదుగురు సభ్యులకు మించి వున్న కుటుంబాల ధూకమతాల పరిమితిని 40 నుంచి 30 సాంప్రదాయ ఎకరాలకు తగ్గించే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం పరిశీలిస్తున్నట్లు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి చెప్పారు.

రాష్ట్ర ధూకమతాల పరిమితి చట్టంలో చేయవలసిన మార్పులకు సంబంధించిన బిల్లు ఆ మూడు మాసాలలో పూర్తి చేయగలమని ఆయన చెప్పారు.

తమిళనాడు ముఖ్యమంత్రి పైకి కూడా దాల సహకార దృక్పథంతో మాట్లాడుతున్నదని శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ అన్నారు.

తమిళనాడులో ప్రస్తుతం వున్న చట్టాల ప్రకారం పెద్ద కుటుంబానికి 40 ఎకరాల భూమి పరిమితి వున్నట్లు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి వివరించారని ఆయన వెల్లడించారు.

మిగిలిన రాష్ట్రాలతో పాటు తాముకూడా కూడా ఈ చర్యలు గైకొనగలమని, ధూకమతాల పరిమితిని 30 ఎకరాలకు తగ్గించగలమని శ్రీ కరుణానిధి వివరించారని శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ అన్నారు.

నగరాల ఆస్తులపై పరిమితి విధింపు

ధూకమతాల చట్టాలు అమలులోకి వచ్చిన తేదీ నుంచి నగరాలలోని ఆస్తులపై కూడా పరిమితి అమలులోకి రావాలని పెక్కుమంది ముఖ్యమంత్రులు సూచించారని శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ అన్నారు.

"ఈ విషయం అందుకు సంబంధించిన మంత్రులతో చర్చిస్తాము, తగినచర్య గైకొనగలము" అని ఆయన అన్నారు.

తంజావూరు పరిసరాలలో ఏనుగుల యార్పాటు

తంజావూరు పరిసరాలలో ఏనుగుల యార్పాటు గ్రామంవద్ద జులై 22 వ తేదీ సాయంత్రం జరిగిన ఐదు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు.

దక్షిణాది జోనల్ కౌన్సిల్ సమావేశం

26న హైదరాబాద్‌లో

హైదరాబాద్, జులై 23 — దక్షిణాది జోనల్ కౌన్సిల్ 26వ తేదీ ఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అధ్యక్షతన సమావేశ మవుతుంది.

26వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రధాని వచ్చే ప్రత్యేక విమానంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ రామ్ నివాస్ మిర్ధా కూడా వస్తారు.

ఆ సమావేశానికి హాజరయ్యే నిమిత్తం కేరళ హోం మంత్రి శ్రీ కరుణాకరన్ 25వ తేదీ ఉదయం ఇక్కడికి వచ్చి 27వ తేదీ ఉదయం మద్రాసు వెళతారు.

తమిళనాడు విద్య సంబంధి పరిపాలన శాఖ మంత్రి డాక్టర్ నెడుంజెళియన్ 26 వ తేదీ ఉదయం ఇక్కడికివచ్చి తిరిగి 27 వ తేదీరాత్రి మద్రాసు వెళతారు.

పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ సి. డి. జెడ్ 25 వ తేదీ ఉదయం వచ్చి 27 వ తేదీ రాత్రి మద్రాసు వెళతారు.

మైసూరు పరిపాలన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఎం. ఎం. ఒ సోమవారం 25 వ తేదీ ఉదయం వచ్చి 27 వ తేదీ ఉదయం తిరిగి బెంగుళూరు వెళతారు.

సింధులో ఇద్దరు లెక్చరర్లకు శిక్ష

హైదరాబాద్ జులై 22— కదిచిన నెల సుక్కూర్ సెంట్రల్ జైలులో ఖైదీలను రెచ్చగొట్టి కొట్లాటకు, తద్వారా ఒకరి మృతికి కారణమైన ఇద్దరు లెక్చరర్లను సింధు ప్రభుత్వం జైలులో పెట్టింది.

భారతీయుల పట్ల బ్రిటన్ విరుద్ధ చర్య

అభిమతానికి వ్యతిరేకంగా ఇండియాకు ఆర్గురి పంపివేత

న్యూఢిల్లీ, జులై 23— బ్రిటిష్ హైకమిషనర్ పోర్టుతో పర్చకూడా విమానం దిగడానికి నిరాకరించిన అనుగుణ భారతీయ ప్రయాణికులను దింపడానికి భారతీయ వలస వ్యవహారాల శాఖాధికారులు తిరస్కరించారు.

అర్థరాత్రి ప్రయాణికులు లండన్ నుంచి వచ్చారు. వారిలో ఒక మహిళ కూడా వుంది. బ్రిటిష్ వలస వ్యవహారాల అధికారులు ఉత్తర్వులపై వారు ఇక్కడికి బ్రిటిష్ విమానంలో వచ్చారు.

ఇండియా, మలేసియా ఒప్పందం

కౌలాలంపూర్, జులై 23— రెండు దైపులా వర్తించే విధంగా పన్ను విధించే ఒప్పందాన్ని ఇవ్వడానికి నిమిత్తం మూడు రోజుల చర్చ తరువాత ఇండియా, మలేసియాల మధ్య ఒక ఒప్పందం కుదిరింది.

ఒప్పందం అమలు సంవత్సరాలు క్రితమే ప్రారంభమైనప్పటికి ఒప్పందం ఇప్పటికి పార్యమైంది.

ఒప్పందం ఇండియాకు సంతృప్తికరంగా వున్నదని ప్రకటించారు.

ఒప్పందంపై ఇండియా తరపున ఆర్. డి. షా, మలేసియా తరపున వలావుదీన్ బిన్ మహమ్మద్ సంతకాలు చేశారు.

అమెరికాచే భూగర్భంలో అణ్వాస్త్ర పరీక్ష

లాస్ వెగాస్, జులై 23— నెవాడా ప్రయోగ కేంద్రంవద్ద భూగర్భంలో అణ్వస్త్ర పరీక్ష నిర్వహించినట్లు అమెరికా అణుశక్తి సంఘం ప్రకటించింది.

ఈ అణ్వస్త్రం శక్తి 20 కిలో టన్నులు ఈ పరీక్ష ఎంత రేడియో ధార్మిక శక్తి ఎక్కువగా వెలువడలేదని అయిన అన్నారు.

భారతీయుల పట్ల బ్రిటన్ విరుద్ధ చర్య

అభిమతానికి వ్యతిరేకంగా ఇండియాకు ఆర్గురి పంపివేత

న్యూఢిల్లీ, జులై 23— బ్రిటిష్ హైకమిషనర్ పోర్టుతో పర్చకూడా విమానం దిగడానికి నిరాకరించిన అనుగుణ భారతీయ ప్రయాణికులను దింపడానికి భారతీయ వలస వ్యవహారాల శాఖాధికారులు తిరస్కరించారు.

అర్థరాత్రి ప్రయాణికులు లండన్ నుంచి వచ్చారు. వారిలో ఒక మహిళ కూడా వుంది. బ్రిటిష్ వలస వ్యవహారాల అధికారుల ఉత్తర్వులపై వారు ఇక్కడికి బ్రిటిష్ విమానంలో వచ్చారు.

విషాహారం తినగా నల్గురు విద్యార్థుల దుర్మరణం

కేరళ స్కూల్‌లో దుర్ఘటన

తిరువేంద్రం, జులై 23— ఇక్కడికి సుమారు 38 కిలోమీటర్ల దూరంలో వున్న అయ్యాకంలో ఒక లోయర్ ప్రైమరీ స్కూలుకు చెందిన 472 మంది విద్యార్థులు గోధుమ ఉప్మా తుంటంగా వారిలో నల్గురు విన్ను అనుమానిస్తున్నారు.

విషాహారం తిన్నందుకు చికిత్స జరిపే నిమిత్తం పాఠశాల భవనంలో తాత్కాలికంగా ఒక డిస్పెన్సరీ ఎర్పాటు చేశారు.

ఇందులో పేకకొందరు ప్రభుత్వ ఆసుపత్రిలో, అత్యంతగోలీలు మిగిలిన ఆసుపత్రిలో కూడా మొత్తం 49 మంది విద్యార్థులు చికిత్స పొందుతున్నారు.

వరంగల్లులో అయిదు లక్షల ఖర్చుతో టూరిస్టు గెస్టుహౌస్

నిర్మించడానికి రాష్ట్ర టూరిజం శాఖ నిర్ణయం

హైదరాబాద్, జులై 23—

కేంద్ర టూరిజం శాఖ సమకూర్చే నిధులనుంచి ఐదు లక్షల ఖర్చుతో వరంగలులో ఒక టూరిస్టు గెస్టు హౌస్ నిర్మించడానికి రాష్ట్ర టూరిజం శాఖ సంకల్పించింది.

రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి డాక్టర్ పి. హెచ్. దేవానందరావు నిన్న ఇక్కడ టూరిస్టు గెస్టు హౌస్ నిర్మించడానికి ఎన్నిక చేసిన స్థలాన్ని తనిఖీ చేశారు.

తర్వాత ఆయన వరంగలు పట్టణంలో పెద్దమరి ప్రాంతంలోని హరిజన కాలనీ కూడా తనిఖీ చేశారు.

ఈ కాలనీలో ఇదివరకే వంద ఇళ్ళు నిర్మించారు.

మంత్రి డాక్టర్ దేవానందరావు స్థానిక గ్రంథాలయాన్ని సందర్శించారు. అనంతరం ఆయన పత్రికా రచయితలతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని పురాతన గ్రంథాలయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశాన్ని వచ్చేనెల 12, 13 తేదీలలో ఎర్పాటుచేస్తున్నట్లు తెలియచేశారు. ఆ సమావేశం గ్రంథాలయ సంస్థలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, ఇబ్బందులగురించి చర్చిస్తుందని ఆయన చెప్పారు.

ఒక పరిశ్రమలో ఒకే కార్మిక సంఘం

శ్రీ శంకర గిరి ఉద్ఘాటన

విశాఖపట్నం, జులై 23— ఒకే పరిశ్రమలో పెక్కు కార్మిక సంఘాలు, వాటిమధ్య కలిగిన కార్యాలు వుండడాన్ని వ్యాప్తిమెంటు సభ్యుడు శ్రీ శంకరగిరి నేడు గుర్తించారు.

కార్మికులలో ఐక్యత పాదించే విషయం గ్రామీణ వర్గానికి మార్గదర్శకులు కావాలని బ్యాంకు ఉద్యోగులకు ఆయన సలహా ఇచ్చారు.

నేటి బ్యాంకింగ్ సూపర్ వైజింగ్ సిబ్బంది సంఘం ప్రాంతీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్ని బ్యాంకుల ఆఫీసర్లకు ఒక యూనియన్ వున్నందుకు సంతోషంగా వుందని శ్రీ శంకరగిరి అన్నారు.

శ్రీ ఎ. కందస్వామి కన్వీనర్‌గా జీవిత భీమా సంస్థ ఎజెంట్లు 21 వ తేదీన బొంబాయిలో ఒక యూనియన్ ఎర్పాటు చేసుకున్నారు.

నర్మదా నదీజలాల పంపిణీపై ఒప్పందం

ప్రధాని సమక్షంలో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ ముఖ్యమంత్రుల సంతకాలు

న్యూఢిల్లీ, జులై 22—

మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్ ముఖ్యమంత్రులు ప్రధాని సమక్షంలో నర్మదా నదీ జలాల ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ రాష్ట్రాల ముఖ్యమంత్రులు నర్మదా నదీజలాల పంపిణీకి ఒప్పందంపై సంతకాలు చేసినప్పుడు కేంద్ర నీటి పారుదల శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు కూడా వున్నారు.

మధ్యప్రదేశ్, గుజరాత్ మధ్య నర్మదా నదీజలాల పంపిణీకి గురించి ప్రధాని నిర్ణయించారు.

అదేవిధంగా సర్దార్ సరోవర్ ఆనకట్ట ఎత్తును గురించి కూడా ప్రధాని నిర్ణయానికి వదిలిపెట్టారు.

మధ్యప్రదేశ్, గుజరాత్ మధ్య 2.12 లక్షల ఎకరాలు అనుగుణంగా ఎంతవరకు వుంటుంది.

ఈ ఒప్పందం అమలుపరించి ఈ సంవత్సరంలో నర్మదా లోయ అభివృద్ధికి లాభకర కార్యక్రమం అమలుజరిగి అవకాశం కలిగింది.

ఈ ఒప్పందం వల్ల లక్షలాది ఎకరాలకు నీటి వాడుదల వదుపాయం కలిగిస్తుంది. ఈ ప్రాంతంలో ఇంతవరకు విద్యుత్ అణు విద్యుత్ శక్తి వుంది, ఇప్పుడు జల విద్యుత్ శక్తి ఉత్పత్తికి అవకాశం వుంది.

అపార ప్రకృతి సంపద వున్న ప్రాంతంలో ఈ ఒప్పందం అమలుపరించి హేచ్చుగా ఆర్థిక మార్పులు ఎర్పాటు సాధ్యమవుతుంది.

నర్మదా నదీజలాల వివాదాన్ని మూడు సంవత్సరాల క్రితం ట్రిబ్యునల్‌కు నివేదించారు.

ఈ ఒప్పందం ప్రకారం ఈ వివాదాన్ని ట్రిబ్యునల్ నుంచి ఉపసంహరిస్తారు.

నదీజలాల కేటాయింపు, సర్దార్ ఆనకట్ట ఎత్తును గురించి నిర్ణయించిన తరువాత వాటిని రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశమయి జలవిద్యుత్ శక్తి, ఉత్పత్తిని గురించి ఎర్పాటు చేస్తారు.

నర్మదా నదిపై ఒకటి రెండు ధారాప్రాజెక్టులను వచ్చే ఆగస్టు 15 వ తేదీన ప్రధాని శంకుస్థాపన చేస్తారని ఆర్థికశాఖ మంత్రి శ్రీ కె. ఎల్. రావు వ్యక్తపరచారు.

చంద్ర శిలలలో రసాయనికి పదార్థాలు

సోవియెట్ శాస్త్రవేత్త వెల్లడి

మాస్కో, జులై 23 — చంద్రగోళంలో నిర్మాణం ప్రారంభమైనది లూనా 20 భూమికి తీసుకొచ్చిన చంద్ర శిలలో 70కి పైగా రసాయనిక పదార్థాలు వున్నట్టు కనుగొనడం జరిగిందని సోవియెట్ శాస్త్రవేత్తలు తెలిపారు.

అ శిలలో వాటినం, కిలో లీటరులో ఎక్కువగా వున్నట్టు కనుగొనడం జరిగిందని అయిన అభిప్రాయపడ్డారు.

ఇదివరకటి కూడా వున్నట్టు అయిన వెల్లడించారు

విశాఖపట్నం విద్యార్థుల దుర్మరణం

ఫలప్రదమని సమితి ప్రధాన కార్యదర్శి వివరణ

మాస్కో, జులై 23—సోవియెట్ నాయకులతో కాలం జరిపిన చర్చలు మిక్కిలి ఫలప్రదమైనవని అన్యోన్య సమితి ప్రధాన కార్యదర్శి కర్ట్ వాల్డ్‌హీమ్ చెప్పారు.

సోవియెట్ ప్రధాని కోసిగిన్‌తోను, విదేశాంగ మంత్రి గ్రోమికోతోను జరిపిన చర్చలలో అంతర్జాతీయ సమస్యలు, సమితిని పటిష్టపర్చాల్సిన సమస్యలు ప్రస్తావనకు వచ్చినవని ఆయన "టాస్" వార్తా సంస్థకు తెలియజేశారు.

ప్రధాని పాటిల్ ప్రాణాపాయం నుంచి బయటపడినవారి సంఖ్య అధికంగా పెరిగినట్టు సీమోగా వార్త.

కల్పకం కేంద్రంనుంచి 50 శాతం అణువిద్యుత్

రెండవయూనిట్ నుంచి ఆంధ్రప్రదేశ్, మైసూరు, కేరళలకు పంపిణీకి కేంద్రం నిర్ణయం

హైదరాబాద్, జులై 22—

తమిళనాడులోని కల్పకం అణువిద్యుత్ కేంద్రంలోని 200 మెగావాట్ల రెండవ యూనిట్‌నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌లో 50 శాతం ఆంధ్రప్రదేశ్, కేరళ, మైసూరు రాష్ట్రాలకు పంపిణీ చేయడానికి కేంద్రం నిర్ణయించినట్టు రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ మంత్రిణి శ్రీమతి బి. జయప్రద నేడు ఇక్కడ అసెంబ్లీలో చెప్పారు.

విద్యుత్శక్తిశాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ, కల్పకం యూనిట్‌నుంచి 100 మెగావాట్ల విద్యుత్ తమ రాష్ట్రం వాడుకోగలదని కేంద్రానికి తెలియజేసినట్టు మంత్రిణి చెప్పారు.

రెండవ దశలో ఉత్పత్తి అయ్యే విద్యుత్ వాటా విషయం గురించి చెబుతూ అదనం ఇంకా నిర్ణయించవలసి వుందని కేంద్రం తెలియజేసినట్టు శ్రీమతి జయప్రద చెప్పారు.

రష్యా సంస్థలతో వాలెమ్ చర్చలు

ఫలప్రదమని సమితి ప్రధాన కార్యదర్శి వివరణ

మాస్కో, జులై 23—సోవియెట్ నాయకులతో కాలం జరిపిన చర్చలు మిక్కిలి ఫలప్రదమైనవని అన్యోన్య సమితి ప్రధాన కార్యదర్శి కర్ట్ వాల్డ్‌హీమ్ చెప్పారు.

సోవియెట్ ప్రధాని కోసిగిన్‌తోను, విదేశాంగ మంత్రి గ్రోమికోతోను జరిపిన చర్చలలో అంతర్జాతీయ సమస్యలు, సమితిని పటిష్టపర్చాల్సిన సమస్యలు ప్రస్తావనకు వచ్చినవని ఆయన "టాస్" వార్తా సంస్థకు తెలియజేశారు.

వీనస్-8

శుక్రునిపై సురక్షితంగా అవతరణ

మాస్కో, (ఇంగ్లండ్), జులై 22— సోవియెట్ యూనియన్ కొంతకాలంక్రితం ప్రయోగించిన మానవ రహిత శుక్రగ్రహ రోదసి నౌక "వీనస్—8" గ్రహ వాతావరణంలో ప్రవేశించింది.

అది గ్రహోపరితలంపై దిగి వుండవచ్చునని ఇక్కడి శాస్త్రజ్ఞులు ప్రకటించారు.

అది నేటి సాయంత్రం (భారత కాలమాన ప్రకారం) 4.15 నిమిషాలకు దిగివుండవచ్చునని, రేడియో ఆస్ట్రేలియా డైరెక్టరు పరిజ్ఞానాన్ని మేరకు

గ్రామీణ మంచినీటి సరఫరా పథకాలకు రు. 670 కోట్లు

అయిదవ ప్రణాళికలో కేటాయించినట్లు

పుదుచ్చేరిలో కేంద్ర మంత్రి శ్రీ దీక్షిత్ వెల్లడి

పుదుచ్చేరి, జులై 22— గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సరఫరా పథకాలకు అయిదవ ప్రణాళికలో ఎక్కువ ప్రాధాన్య మిస్తారు.

కేంద్ర ఆరోగ్య, కుటుంబ నియంత్రణ శాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ఇన్న పుదుచ్చేరిలో తన మంత్రిత్వశాఖ స్థానిక సంస్థల సంఘం సమావేశంలో వెల్లడిస్తూ, రక్షిత మంచినీటి సౌకర్యాలు లేని 1,22,00 గ్రామాలకు ఈ పథకం అమలుచేయడంవల్ల 670 కోట్ల రూపాయలు ఖర్చవుతాయని అన్నారు.

ఈ మొత్తం సొమ్మును అయిదవ ప్రణాళికలో కేటాయించవలసినట్లు శ్రీ దీక్షిత్ వివరించాడు.

ఈ పథకాన్ని త్వరగా అమలు చేయడానికి కృషిచేయాలని ఆయన సంఘం సభ్యులకు సూచించాడు.

ఈ ఏడాది మంచినీటి సరఫరా పథకాన్ని కేంద్రపరంగా ప్రారంభించాడు. రెండు సంవత్సరాలలో పశ్చిమం నుంచి తూర్పు వరకు గ్రామాలలో ఈ పథకాలను ప్రత్యేక కృషి ద్వారా అమలుపరుస్తారు.

ఆహార పదార్థాల కల్తీ గురించి ఆయన వ్రాస్తూనే, ఇది చాలా లోతైన సమస్య అని, దాన్ని ఎదుర్కొనవలసి వుందని అన్నాడు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను శ్రీ దీక్షిత్ సమీక్షిస్తూ, ఈ విషయంలో మరింత పరిశోధన, అభివృద్ధి అవసరమని పత్రికలు అభిప్రాయం వ్యక్తంచేశాయి.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు ప్రారంభించినప్పటినుంచి ఈ ఏడాది ఏప్రిల్ వరకు కోటి 86 లక్షల దాకా శస్త్రచికిత్సలు జరిగింది. అంటే ప్రతి నెల్లో సగటున 19.2 మందికి అవరేషన్ చేశారు.

వైద్యంలో వివిధ పద్ధతులను తెలియజేసే పెంపకం కోర్సును రూపొందించాలని, అదిగ్రామీణ ప్రాంతాల ప్రజల అవసరాలకు ప్రాథమిక చికిత్సచేసే వైద్యులను తయారు చేసే పథకంగావుండాలని పత్రికలు సూచించాయి.

ఈ సంవత్సరం జనాభా అదుపు శాఖకి మరూపి నిరోధక ఇంజక్షన్లు 15 శాతానికి రెండవదిగా ఇంజక్షన్లు ఇవ్వాలన్న లక్ష్యాన్ని రూపొందించినట్లు పత్రికలకు వివరించడం జరిగింది.

శివకాశి పటాకుల ఫ్యాక్టరీ వ్యవహారం

అసెంబ్లీలో శ్రీ కాకాని వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 22— పశ్చిమ గోదావరి జిల్లా తణుకు సమీపంలోగల శివకాశి పుంగ్స్ అనే ప్రయివేటు ఫ్యాక్టరీ రైతులు, ప్రభుత్వం, బ్యాంకులకు మొత్తం మీద 25 లక్షల నిలవేల రూపాయల వరకు బకాయి పడ్డారని శాసనసభలో తెల్పిన పారిశ్రామిక శాఖ మంత్రి శ్రీ కాకాని నేడు శ్రీ వంకా సత్యనారాయణ అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు.

ఫ్యాక్టరీ యంత్రాలు ఎందరో విల్లగ అవుతున్నాయి. అవసరమైతే మరింత పరిశోధన, అభివృద్ధి అవసరమని పత్రికలు అభిప్రాయం వ్యక్తంచేశాయి.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు ప్రారంభించినప్పటినుంచి ఈ ఏడాది ఏప్రిల్ వరకు కోటి 86 లక్షల దాకా శస్త్రచికిత్సలు జరిగింది. అంటే ప్రతి నెల్లో సగటున 19.2 మందికి అవరేషన్ చేశారు.

వైద్యంలో వివిధ పద్ధతులను తెలియజేసే పెంపకం కోర్సును రూపొందించాలని, అదిగ్రామీణ ప్రాంతాల ప్రజల అవసరాలకు ప్రాథమిక చికిత్సచేసే వైద్యులను తయారు చేసే పథకంగావుండాలని పత్రికలు సూచించాయి.

ఈ సంవత్సరం జనాభా అదుపు శాఖకి మరూపి నిరోధక ఇంజక్షన్లు 15 శాతానికి రెండవదిగా ఇంజక్షన్లు ఇవ్వాలన్న లక్ష్యాన్ని రూపొందించినట్లు పత్రికలకు వివరించడం జరిగింది.

పట్టణ ప్రాంతాల ఖాళీ స్థలాల బదిలీలపై నిషేధం

అసెంబ్లీలో మంత్రి శ్రీ మాణిక్ రావు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 22— పట్టణ ప్రాంతాల ఖాళీస్థలాల అన్యాక్రాంతాలను నిషేధిస్తూ శాసనం అమల్లోకి వెయ్యబోతున్నట్లు రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ మాణిక్ రావు నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

ఈ విషయమై కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎం. నారాయణరెడ్డి ఒక సాధారణ తీర్మానం ప్రతిపాదిస్తూ హైదరాబాద్ ఎన్నిలంలో వున్న భవనాలు మరో అంతస్తు నిర్మించుకొనడానికి గాని, విస్తరించడానికి గాని మునిసిపాలిటీ అనుమతి ఇవ్వకూడదని కోరారు.

ఈ విషయమై మునిసిపాలిటీలకు ఆదేశాలు జారీచేయగలమని, పుస్తకాలయాలను విస్తరించకోనడానికి, అంతస్తులు నిర్మించుకోడానికి అనుమతి నిరాకరించరాదని మంత్రి చెప్పారు.

వార్తాపత్రికల యాజమాన్యం వికేంద్రీకరణ

కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం నివేదిక ప్రధానికి సమర్పణ

న్యూఢిల్లీ, జులై 22— వార్తాపత్రికల యాజమాన్యం వికేంద్రీకరణపై కేంద్ర మంత్రివర్గం ఉపసంఘం తన సిఫారసులకు తుది రూపం యిచ్చింది.

కేంద్ర మంత్రివర్గం ఉపసంఘం తన నివేదికను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి సమర్పించినట్లు తెలుస్తున్నది.

వార్తాపత్రికల విషయం మాత్రమే ఈ నివేదికలో సిఫారసులున్నాయి. వార్తా సంస్థల విషయం ఇంకా పరిశీలనలో వుందని తెలుస్తున్నది.

మంత్రివర్గం ఉపసంఘం సభ్యులు శ్రీ మోహన్ ధారియా, శ్రీ హెచ్. ఆర్. గోఖలే, శ్రీ రాజనారాయణ్, శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, శ్రీ రఘునాథరెడ్డి, శ్రీమతి నందిని సత్పతి.

రు. 15/-లలో రేడియో

మా నావెల్ స్కీము క్రింద ఫ్యాక్టరీ సేల్స్‌లో ఎవరి చేయి పాకినా ట్రాన్సిస్టరు పొందండి. విడిభాగాలు జపాన్ తయారీ. సంగీతం వార్తలు వగైరా స్పష్టంగా వినికంగా. ప్రసారంలో ఎఫెక్టను మంచి అయినా సరే. పోస్టేజీ రు. 3/- లు వి. పి. పార్సిలు కోరుకు త్రాయండి. ఇప్పుడే ధర రావాలు.

BUNTY RADIOS, (B-13, DURGIANA, AMRITSAR.

సంవత్సరాంతంలోగా భూకమతాల పరిమితి శాసనాల అమలు

రాష్ట్రాలకు కాంగ్రెసు వర్కింగ్ కమిటి సూచన

న్యూఢిల్లీ, జులై 22— ఈ సంవత్సరాంతంలోగా భూకమతాలకు సంబంధించిన శాసనాలను అమలు జరపాలని రాష్ట్రాలకు కాంగ్రెసు వర్కింగ్ కమిటి కోరింది.

భూ సంస్కరణలను గురించి కాంగ్రెసు వర్కింగ్ కమిటి నేడు రెండు పర్యాయాలు సమావేశమయి దాదాపు ఆరు గంటలపాటు చర్చించింది.

ముఖ్యమంత్రులు సూచనల మేరకు కాంగ్రెసు అధ్యక్షుడికి కాంగ్రెసు ఉన్నతాధికార సంఘం సిఫారసులను సమర్పించాలని.

భూ సంస్కరణల అమలులో తమ చిక్కులను గురించి ముఖ్యమంత్రులు వివరించినట్లు తెలుస్తున్నది.

చక్కగా నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రాలకు, లేదా యంత్రాలతో నిర్వహించే వాటికి ఎందుకు మినహాయింపు వున్న వ్యవసాయ క్షేత్రాలకు, పెద్ద పాహాలు ప్రసరించేందుకు ఇచ్చిన మినహాయింపులకు కూడ పరిమితి విధించాలని కూడ అడిగారు.

సప్త పరిహారం

మిగులు భూములకు సప్తపరిహారం చెల్లించవలసి రాష్ట్ర ప్రభుత్వాలకు విడిచిపెట్టాడు.

రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వాలు సప్త పరిహారం గురించి కానివాలు చేయవలసి వుంటుంది.

1971, జనవరి 24 వ తేదీ తరువాత విక్రయించిన భూమిని భూ కమతాల పరిమితి నిబంధన సందర్భంలో పరిగణలోకి తీసుకొంటారు.

దాని పరిధిలో పెక్కుమంది భూస్వాములు భూమి లేనివారు కాగల అవకాశం వుంది. భూకమతాల ఉల్లంఘనలు తప్పించుకొనడానికి పెక్కుమంది భూములను విక్రయించారు.

భూ కమతాలకు స్థానం ఎకరాల ప్రాతిపదికపై అమలు జరపడం సాధారణ ఎకరాల ప్రాతిపదికపై అమలు జరుపుతారు.

తోటలు, ప్లాంటేషన్లు, మత ట్రస్టుల భూములు, విద్యాసంస్థల భూముల విషయం రాష్ట్రాలు నిర్ణయం గైకొనవలసి అగత్యపరిచారు. అయితే కొన్ని అంశాలను విధించారు.

మిగులు భూముల సప్త పరిహారం భూమి కిస్తు ప్రాతిపదికపై హెచ్చుగా వుండే మీగులు భూమికి తక్కువగా చెల్లించే పద్ధతిని అనుసరించాలని నిర్ణయించారు.

గొర్రెల, పశువుల మేతకు పశువుల పెంపకం, వాణిజ్యపరమైన పశువుల పెంపకం కేంద్ర ప్రభుత్వం నియమించే కమిటికి నివేదిస్తారు.

తోటల విషయంలో బెంగాల్ శాసనం లోని ఏర్పాట్లను సమర్థిస్తున్నట్లు వ్యక్తపరచారు. భూ కమతాల పరిమితిలో ఖాయిమికి తోడుగా తోటలకింద అయిదు ఎకరాలు అదనంగా అనుమతించాలని మాణిక్ రావు సమర్థన వ్యక్తపరచింది.

ప్రత్యామ్నాయంగా తోటలను మెట్ట భూములకింద పరిగణించాలని సూచించారు. ఈ విషయంలో బాగా ఎక్కువ ఒక సూత్రాన్ని రాష్ట్రాలు నిర్ణయించుకొనవచ్చు తోటల పెంపకాన్ని నిరుత్సాహం చేయకుండ చూడాలి.

రాష్ట్రాల విస్తీర్ణం ప్రస్తుతంవున్న తోటలను మాత్రమేగాని భవిష్యత్తులో పెంచే తోటలను పరిగణించరు.

తోటల మిగులు భూముల స్వాధీనం తరువాత వాటి భూమి తోటలగానే వుంటాయి.

సహకార వ్యవసాయ క్షేత్రాల పేరు తోను, సహకార బ్యాంకులకు ఇతర బ్యాంకులకు తనఖా కింద వున్న భూములను భూకమతాల పరిమితి నుంచి మినహాయించాడు, మాజీ రాజుల భూములకు కూడా మినహాయింపు వర్తించదు.

భూ సంస్కరణలను అమలుపరిచే రాజకీయ పక్షం ప్రతినిధులతో కేంద్రం, రాష్ట్రాలు, జిల్లాల స్థాయిలో "సహ" సంఘాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించాడు.

రష్యా తోడ్పాటుతో బంగ్లాలో విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ

ఢాకా, జులై 22— తొమ్మిదిన్నర 39 లక్షల రూపాయలతో తూర్పుబంగ్లాలో విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీని నిర్మించడానికి అవసరమైన నిర్మాణ పరికరాలు. సాంకేతిక పరిజ్ఞానం రష్యా అందజేస్తుంది.

బోయిస్ ఎంటర్‌ప్రైజెస్ అనే సాంకేతిక సహాయక ఒప్పందంలో ఇవి సంతకాలు.

బడుగు ప్రాంతాల అభివృద్ధికి పరిశ్రమలు

శ్రీ వెంగళరావు వివరణ

హైదరాబాద్, జులై 22— వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలను ప్రోత్సహించే సంకల్పంతో 14 జిల్లాలలో ఎన్నిక చేసుకొన్న ప్రదేశాలను రిజర్వు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తెలియజేసిందని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ వెంగళరావు నేడు శాసనసభలో తెలియజేశారు.

ప్రశ్నోత్తరాల సందర్భంలో ఆయన అలా అన్నాడు.

ప్రోత్సహించవలసిన ప్రాంతాలేవో కనుగొని కేంద్రానికి నివేదిక సమర్పించవలసి అయిన అన్నాడు.

ప్రాంతీయ అసమానతలను తొలగించడానికిగాను వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిపర్చడం ఈ పథకం లక్ష్యమని ఆయన వివరించాడు.

ఇండో చైనాలో వాతావరణం కలుషం చేసే యుద్ధానికి స్వస్తి

అమెరికా శాస్త్రవేత్తల విజ్ఞప్తి

న్యూయార్క్, జులై 22— ఇండో చైనాలో వాతావరణం కలుషంచేసే యుద్ధానికి స్వస్తిచెప్పాలని అమెరికా శాస్త్రవేత్తల సమాఖ్య కోరినట్టు టాస్ వార్తాసంస్థ పేర్కొంది.

వారు వాతావరణాన్ని కలుషితంచేసే ఆయుధాలను తయారుచేయడాన్ని, పరిశోధనలు, ప్రయోగాలను పూర్తిగా నిలిపివేయాలని ఒక ప్రకటనలో సూచించారు.



గుజరాతీ విద్యాలయంపై మరొక అంతస్తును నిర్మిస్తున్న దృశ్యం

గ్రామీణ ప్రాంతాలలో ఇళ్ళస్థలాల కేటాయింపు

పార్టీ ముఖ్యమంత్రులకు కాంగ్రెసు కార్యవర్గం ఆదేశం

న్యూఢిల్లీ, జులై 22— గ్రామీణ ప్రాంతాలలో ఇళ్ళ స్థలాల కేటాయింపు వచ్చే సంవత్సరం ఆగస్టు నెలనాటికి పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెసు కార్యవర్గం నేడు పార్టీ ముఖ్యమంత్రులను తిరిగి ఆదేశించింది.

అందుకు అనుగుణంగా ఇప్పటికే చర్యలు తీసుకొన్నట్లు ముఖ్యమంత్రులు కార్యవర్గానికి తెలియజేశారు. విడ్డయించిన పేదవారికి తమ లక్ష్యం పాదించగలమన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. అవసరమైతే కేంద్రం ఆర్థికంగా సహాయం చేయాలని వారు కోరారు.

అత్యధిక ప్రాతిపదికపై భూ మి పంపిణీ చేసుకోడానికి తొలి దేందుకు రాజ్యాంగంలో 31 (సి) నిబంధనక్రింద ఒక చట్టాన్ని చేయాలని వారు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

గుజరాత్‌లో సుమారు 3 లక్షల కుటుంబాలకు ఇళ్ళ స్థలాలు కల్పించడానికి సుమారు 3 కోట్ల ఇదరపు గజాలు కావలసి వుంటుందని ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు తెలియజేసిన దానిని బట్టి హిమాచల్ ప్రదేశ్‌కు 13 వేల కుటుంబాలకు 291 ఎకరాలు, కేరళకు రెండు లక్షల కుటుంబాలకు పది వేల ఎకరాలు, పంజాబ్‌కు 1.67 లక్షల కుటుంబాలకు 7047 ఎకరాలు, రాజస్థాన్‌కు 1.32 లక్షల కుటుంబాలకు 220 లక్షల చదరపు గజాలు. మహారాష్ట్రకు పది లక్షల కుటుంబాలకు 26 వేల ఎకరాల స్థలం కావలసి వుంటుంది.

తమ రాష్ట్రంలోని ఎనిమిది లక్షల కుటుంబాలకు అవసరమైన సుమారు అయిదు లక్షల ఎకరాలు లభ్యం కాగలదని, అందువల్ల ఆ నిర్ణయం అమలు జరపడంలో ఇబ్బంది లేదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఎన్. రాయ్ కార్యవర్గానికి హామీ ఇచ్చారు.

హిందీలో యూనివర్శిటి పాఠ్యపుస్తకాల తయారీ

సమీక్షా సంఘం ఏర్పాటుకు సిఫార్సు

న్యూఢిల్లీ, జులై 22— విశ్వవిద్యాలయాల స్థాయిలో పాఠ్యపుస్తకాలను హిందీలో తయారుచేసే పనిని త్వరితపరిచేందుకు అవసరమైన చర్యలను సూచించడానికి ఒక సమీక్షా సంఘాన్ని నియమించాలని హిందీ రాష్ట్రాల ప్రతినిధుల సమావేశం సిఫార్సు చేసింది.

విశ్వవిద్యాలయాల స్థాయిలో పాఠ్యపుస్తకాలను తయారుచేసే విషయాన్ని మొన్న ఇక్కడ ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో చర్చించారు.

డి.ఎం.కె. ప్రభుత్వం పతనానికి కేంద్ర మంత్రుల యత్నం

శ్రీ కరుణానిధి ఆరోపణ

మద్రాసు, జులై, 23— డి. ఎం. కె. ప్రభుత్వాన్ని పడగొట్టే సంకల్పంతో కేంద్ర మంత్రులు శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ మోహన్ కుమార్ మంగళం అనే వారు పనులు చేసినారని ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి సమర్థించారు.

తాను సెలవుపెట్టిన తమిళ దినపత్రికలో అలా వ్రాశారు.

కేంద్రమంత్రులు డి. ఎం. కె పార్టీ పరిపాలన లేవడానికి వివరాలపై ఆరోపణలు వృద్ధిచేశారని విమర్శించారు.

సింధులో భాషా సూత్రం కట్టుదిట్టంగా అమలు

భుట్టో హామీ

న్యూఢిల్లీ, జులై 23— సింధు రాష్ట్రం భాషా వివాదం పరిష్కారానికి ప్రతిపాదించిన సూత్రాన్ని తు.చ.తప్పకుండా అమలు పర్చుతామని ప్రెసిడెంటు భుట్టో నిన్న పునరుద్ఘాటించారు.

కరాచీ జరిగిన సింధు ప్రభుత్వ సీనియర్ అధికారుల సమావేశంలో మాట్లాడుతూ భాషా సూత్రం సజావుగా అమలు చేయడానికి గాను ప్రజలలో అన్ని వర్గాల సహకారం కావాలని అన్నట్లు రేడియో పాకిస్తాన్ పేర్కొన్నది.

ఉర్దూ, ఇతర ప్రాంతీయ భాషలకు రక్షణ

పాకిస్తాన్ మంత్రి హామీ

న్యూఢిల్లీ, జులై 23— రాజ్యాంగం క్రింద ఉర్దూకు, ఇతర ప్రాంతీయ భాషలకు పూర్తి రక్షణ వుంటుందని పాకిస్తాన్ ఆర్థిక మంత్రి డాక్టర్ ముబాషిర్ హసన్ మొన్నరాత్రి కరాచీ రేడియో ప్రసంగిస్తూ చెప్పారు.

ఇటీవల ఆర్థికశాఖ గురించివారికి ఏమైనా సహాయం అవసరం కావచ్చని విషయాన్ని అంచనా వేయడానికి అయిన ప్రస్తుతం సర్వే పర్యటిస్తున్నారు. దేశంలో సంక్షేమాన్ని గందరగోళాన్ని సృష్టించడానికి వేర్పాటువాదులు భాషల భాషా వివాదాన్ని ప్రారంభించారని డాక్టరు హసన్ చెప్పారు.

కరాచీలో భుట్టో

భాషా వివాదంపై ఇటీవల ఆల్లర్లు జరిగిన కరాచీలోని కొన్ని ప్రాంతాలలో ప్రెసిడెంట్ భుట్టో మొన్న ప్రకటించారు, ఆయన ముందుగా వ్యాపించకుండా ఈ ప్రాంతాలలో పర్యటించారు.

అపోలో 15 సూవెనీర్ ఆవిష్కరణ

అమెరికన్ రోదసీ సంస్థ విచారణ

వాషింగ్టన్, జులై 23— అపోలో—15 చంద్రుడి యాత్ర సూవెనీర్లను వాణిజ్యం కోసం వినియోగించడంపై రోదసీ సంస్థ విచారణ వేయబోతున్నది. అనుమతిలేని ఇట్టి పోస్టల్ కవర్స్ మూడు వందలు పట్టుకున్నారు.

వ్యతిరేకించిన రోదసీయాత్రికులకు స్మృతి చిహ్నంగా వెళ్ళిన కిట్టాడుడు హాల్ డాన్ లేని ఇచ్చిన కిట్టయూడ్లను వాణిజ్యం కోసం వినియోగించడాన్ని ఉద్దేశంతో అంగీకరించడం జరిగిందని రోదసీ సంస్థ వివరించింది.

ఈ కిట్టాలకు సంబంధించిన 950 నకళ్ళను న్యూయార్క్ సంస్థవారు ఒకరు ఒక్కొకటి 5475 రూపాయలకు అమ్మకానికి ప్రకటన చేశారు.

బెల్ ఫాస్టులో ప్రేలుళ్ళు; 13 మంది మృతి

బెల్ ఫాస్టు, జులై 23— బెల్ ఫాస్టు నగరం మధ్యలో మొన్న జరిగిన ప్రేలుళ్ళలో కనీసం 13 మంది మరణించినట్టు తెలుస్తున్నది.

నగరం పశ్చిమలో ఒక గదిలో కాలంలో 17 ప్రేళ్ళు సంభవించినట్టు పోలీసులు చెప్పారు.

రాష్ట్రంలో దుకాణాల రిజిస్ట్రేషన్ రుసుం హెచ్చింపు

ప్రభుత్వం ప్రతిపాదించినట్టు కార్మిక మంత్రి ప్రకటన

హైదరాబాద్, జులై 23—

ఆంధ్రప్రదేశ్‌లో దుకాణాలు ఏర్పాటుచేయడానికి వసూలుచేసే రుసుములను, పునరుద్ధరణ రుసుములను పెంచేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిందని రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య నేడిక్కడ ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ అన్ని దుకాణాల ఉద్యోగుల సమస్యలపై 16వ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ కార్మిక మంత్రి ఈ రుసుములను ఇలా పెంచడం ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచడమే కాకుండా దుకాణాల యజమానులు తమ వ్యవహారాలను గుర్తించేటట్లు చేయగలదని చెప్పారు.

దుకాణాలు, సంస్థలలో పనిచేసే ఉద్యోగుల జీవన పరిస్థితులను, వారి వ్యవహారాలను పరిశీలించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన తనిఖీ వేతన సంఘం సిఫార్సులపై ప్రభుత్వం త్వరలో నే తన నిర్ణయాన్ని ప్రకటించనున్నట్లు అయన చెప్పారు

ఆంధ్రప్రదేశ్ దుకాణాలు, సంస్థల చట్టంలో పొందుపరిచిన సూత్రాలను పటిష్టంగా అమలు చేయడానికి ఇంకా ఎక్కువ సంఖ్యలో లేబర్ ఇన్‌స్పెక్టర్లను రిక్రూట్ చేయడానికి ప్రతిపాదించినట్టు శ్రీ అంజయ్య వెల్లడించారు.

ఈజిప్టులో హోటల్ నిర్మాణానికి ఇండియా తోడ్పాటు

కయిరో, జులై 23— ఇండియా నిర్మించిన ఒబెరాయ్ గ్రూప్ ఈజిప్టులో ఒక కొత్త హోటల్‌ను నిర్మించడానికి, మూడు హోటల్స్ పునరుద్ధరణకు తోడ్పడుతుంది.

ఈ మేరకు శ్రీ ఒబెరాయ్, ఈజిప్టు పర్యాటక యాత్రా సంస్థ చీఫ్ యూసఫ్ ఎల్‌సయీద్ మధ్య ఒప్పందాలు జరిగినవి.

చెకోస్లావాకియాలో చరిత్రకారునికి జైలు శిక్ష

ప్రాగ్, జులై 23— అలెగ్జాండర్ డుబ్చెక్ కాలంలో ప్రముఖ చరిత్రకారుడిగా పేరుగాంచిన డాక్టర్ జాన్ పెలికాన్‌కు విద్రోహ నేరారోపణపై అరు సంవత్సరాల జైలుశిక్ష విధించినట్లు కోర్టు తీర్పు చెప్పాడు.

ఒక విద్యార్థి నాయకునికి ఇదే అరోపణపై అయిదున్నర సంవత్సరాల జైలుశిక్ష విధించాడు.

ఈ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాయకుడు శిక్షను సమర్థించినవి.

ఇండియా, నేపాల్ మధ్య విమాన సర్వీసులు

ఉభయ దేశాల చర్చలు

న్యూఢిల్లీ, జులై 23— ఇండియా, నేపాల్ మధ్య విమాన సర్వీసుల ఏర్పాటుకు సంబంధించి ఉభయదేశాల మధ్య చర్చలు ప్రారంభమైనవి.

నేపాల్ ప్రతి నిధివర్గానికి రవాణా శాఖ కార్యదర్శి పద్మనాభ, భారత ప్రతినిధివర్గానికి పౌరవిమానయాన శాఖ కార్యదర్శి శ్రీ ఎం. పురి నాయకత్వం వహిస్తున్నారు.

1969 ఒప్పందం సమీక్షకోసం ఈ చర్చలు జరుగుతున్నాయి.

ఇండియా మీదుగా ఇతర దేశాలకు విమాన సర్వీసులకు అనుమతివ్వాలని నేపాల్ భారత ప్రభుత్వాన్ని కోరింది.

పేద విద్యార్థులకు బుక్‌బ్యాంక్స్ ఏర్పాటు

కేంద్ర విద్యామంత్రి సూచన

న్యూఢిల్లీ, జులై 23— పేదవిద్యార్థులు చదువు పొగొట్టుకోవడానికి విలగా వారికి బుక్ బ్యాంకులు నెలకొల్పాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నూరుల్ హసన్ విన్నవించారు.

జాతీయ పాఠ్య పుస్తకాల మండలి తృతీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ పాఠ్యపుస్తకాలు ప్రాథమిక విద్యాశాఖకు అనుబంధంగా పుస్తకాలు చదివి దాని తొడ్పడుతుందని అయిన పేర్కొన్నారు

ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లలకు పాఠ్యపుస్తకాలు సందిస్తేనే వారికి తగినంత ఆర్థిక తోడ్పాటు దాని రాష్ట్రాలకు లభించడంవల్ల పిల్లలు పఠనాశక్తి పెంపొందించడానికి ఈ బ్యాంకులు దాని తోడ్పడుతాయని అయిన అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో అయిదేళ్ళ కాలంలో 5700 మంది హత్య

కలకత్తా, జులై 23— ఎన్నికలబెంగాల్ 1967 ఆగస్టు నుంచి 1972 మే వరకు 5,700 మందికి పైగా హత్య చేయబడినట్లు ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రాయ్ నిన్న అసెంబ్లీలో తెలియజేశారు.

శ్రీ రజనీకాంత్ దోలాయి (కాంగ్రెసు) అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ 1971 లో ఎక్కువమంది అంటే 2213 మంది హత్యలకు గురయినట్లు ముఖ్యమంత్రి వివరించారు.

అదేకాలంలో రాష్ట్రంలో 6056 లూటీలు 51805 కొట్టాటలు జరిగినట్లు శ్రీ రాయ్ తెలియజేశారు.

పాకిస్తాన్‌లో అభివృద్ధి నిరోధక శక్తులు

ప్రభుత్వాన్ని చిక్కులపాలు చేయడానికి యత్నిస్తున్నాయని భుట్టో ఆరోపణ

న్యూఢిల్లీ, జులై 23— ప్రజా వ్యతిరేక, అభివృద్ధి నిరోధక శక్తులు పాకిస్తాన్ ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టడానికి కుట్ర పన్నుతున్నాయని ప్రెసిడెంట్ భుట్టో విమర్శించారు.

అయితే ప్రజా ప్రభుత్వం చేతనున్నంతగా వీరు ప్రయత్నిస్తున్నారని అయిన అన్నారు.

దాదాపు ప్రతి వ్యక్తి వెనుక వున్నవారు ఎవరో ప్రభుత్వానికి బాగా తెలుసునని అయిన అన్నారు.

మొత్తం వ్యవహారంపై పూర్తి దర్యాప్తు జరుపుతామని అయిన అన్నారు.

యుద్ధ ఖైదీల తరలింపు, దీపావళి తరలింపు, కార్మిక సమస్యలు—అన్నిటికీ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టడానికి జరిపే సన్నాహాలే భాగమని అయిన చెప్పారు.

వర్గీకృత ప్రకటనలు

ఏజెంట్లు కావలెను

అధునాతనమైన 350 కాలెండర్ డిజైనులకు ఆర్డర్లు సంపాదించుటకు కావలెను. 40% కమీషన్ వ్రాయండి.

Paper Prints, Sivakasi.

టెండరు నోటీసు

తుమ్మలపాలెం గ్రామ పంచాయతీ

పశ్చిమ గోదావరి జిల్లా తుమ్మలపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో రోడ్లు, డ్రెయినులు, పైపు కల్వర్టు దిట్టంగా మొదలగు 69550/- రూపాయల విలువగల పనులు చేయుటకు ఈ పంచాయతీ మరియు జిల్లా పరిషత్ రిజిస్టరు కంట్రాక్టర్లు నుండి టెండర్లు ది 4.8.72 నేటి సాయంకాలము 4 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయములో స్పెషల్ ఆఫీసరు చేత వారిచే నియమింపబడినవారిచే తీసికొనబడును టెండర్లు అదే రోజున సాయంకాలము 4.30 గంటలకు హాజరయిన టెండరు దార్ల సమక్షమున తెరవబడును. ఎస్టిమేటు మొత్తమునకు 2½% డిపాజిట్ గా చెల్లించిన రశీదు టెండరు జతపరచవలెను. ఇతర వివరములు గ్రామ పంచాయతీ కార్యాలయము పనిచేయు వేళలో తెలిసికొనవలెను.

జి. వెంకటనారాయణ,
స్పెషల్ ఆఫీసరు.
గ్రామ పంచాయతీ, తుమ్మలపాలెం.

ఫ్రీ మార్కెటింగ్ సొసైటీ అమ్మకమునకు టెండరు

ది అమ్మదాలవలస కోఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటి లిమిటెడ్ నెం. 890 అమ్మదాలవలస

1971-72 ప్రొడక్షన్ యొక్క D 30 సంవత్సర సుమారు 1000 క్వింటాళ్ళు మిల్లింగు కొనుగోలు చేయటానికి హోల్ సేల్ హోల్డర్ లైసెన్సు కలిగివున్న పార్టీలు నుండి సీలుచేసిన టెండర్లు 2.8.72 తేదీ నాటికి లేదా ఆ లోపుగాని చెరువట్లు కోరబడుచున్నవి. టెండరు 3.8.72 తేదీ సాయంత్రం గం. 4.00 లకు అప్పటికి హాజరుకాదగిన టెండరుదారు సమక్షములో తెరవబడును. 100 బస్తాలకు తక్కువ అయిన ఆర్డర్లు అంగీకరించబడవు. ఒక క్వింటాల్ బస్తాకు అన్ని వ్యాట్ కోసం ఎంత ధర తెలియవస్తారో. అలాగా ఆ ధరలో ఎన్నైనా క్వింటాళ్ళు కలవకుండానే తెలియవర్చాలి. టెండరుదారులు ప్రతిపాదకులు రు. 15/- లు నగదుగా ఎర్నెస్టుమని చెల్లించాలి.

వ్యాక్టరీకి పనియిందబడిన ప్రోగ్రాం ప్రకారము తేదీవారీ జరుగును. ఎన్నైనా టెండరుదారులు కంట్రాక్టుకాకుండ మొత్తం టెండరు వారమంతా తెలియవర్చలేని కారణములు, మరియు ప్రకారం మిగతా సొమ్ము చెల్లించిన తర్వాత తిరుగుటకు వెళ్ళవలయును. అలు చేయుటలు ఏర్పాటు అయినా విపరీతమైనవో కంట్రాక్టు రద్దు అయినట్లుగా భావించబడును. మరియు వారు డిపాజిట్ చేసిన సొమ్ము వ్యాక్టరీ తరపు వ్యాధిగ పరుచుకొనబడును. ఏ కారణము చూపకుండా టెండరును పూర్తిగానాని లేక భాగంగా గాని తిరస్కరించుట లేదా అంగీకరించుట అధికారము మేనేజింగ్ డైరెక్టరు రిజర్వు చేసుకొనియున్నారు.

రు. 2/- లు మాత్రమే వామినరల్ ఫీజు చెల్లించి వ్యాక్టరీ పనిచేయు గంటలలో టెండరు పారములు వ్యాక్టరీలోని పొంద వచ్చును.

ఎం. వెంకటగోపాల్,
మేనేజింగ్ డైరెక్టర్.

రెండు పాఠశాలలకు కొత్త భవనాలు

—ఉచ్చిరెడ్డిపాలెంలో నిర్మాణం

ఉచ్చిరెడ్డిపాలెం జులై 23 — ఇటీవల నెల్లూరుజిల్లా ఉచ్చిరెడ్డిపాలెంలో గ్రంథి వేమయ్య మెమోరియల్ సమితి ప్రాథమిక పాఠశాల రెండూ అమ్మవారి తోపులో కనుపూడు కోటారెడ్డి సమితి ప్రాథమిక పాఠశాల భవనాలకు శంకుస్థాపన కార్యక్రమ శ్రీమతి గిరిజా వీరాస్వామి ప్రారంభోత్సవం చేశారు.

పక్కనుకు జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ, పేనకూడు గోపాలకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షులు శ్రీ ఎం. బాలకృష్ణారెడ్డి స్వాగతం పలికారు.

తొలుత సభ్యులు శ్రీ మంగళగిరి నానాదాసు, పోలీసు ఫోరమ్ కన్వీనరు శ్రీ ఎస్. వి. కృష్ణారెడ్డి, శ్రీమతి డి. అనూరాధ, సభలో ప్రసంగించారు.

అమ్మవారితోపు భవనానికి శ్రీ కనుపూడు మందరరామిరెడ్డి రు. 1 200 ల విరాళాన్ని, స్థలాన్ని ఇచ్చారు. ఉచ్చిరెడ్డిపాలెం పంచాయితీ గ్రంథి అదెమ్మ రు. 3 400 లను ఇవ్వగా; పంచాయితీ రు. 1 600 ఇచ్చింది. సర్పంచ్ శ్రీ ఎం. రాధాకృష్ణారెడ్డి విలువైన స్థలాన్ని దానమిచ్చారు.

ఈ సందర్భంగా, సాక్షి ఫ్రెండ్స్ క్లబ్ అనే యువక సేవాసంస్థ వారు అగ్నిదాధితులు సహాయార్థం కూడు పేరిందిన రూ 1500 లలో 30 మంది శ్రీకు చీరలనిచ్చి, 27 మంది పుస్తకాలు ఎంచుతుండు దుప్పటి కొనిచ్చారు. 30 మంది బడిపిల్లలకు కట్టారు. బొక్కా, పాదరక్షలు కొనిచ్చారు. మూడు వందల వరకు కూడా కొని ఇచ్చారు.

వి. డి. ఓ. శ్రీ కె. శ్రీనివాసరావు వందనసమర్పణం చేశారు.

సమస్యల పరిష్కారానికి నేతపనివారి తోడ్పాటు

మంత్రి శ్రీ రాజారామ్ విజ్ఞప్తి

నల్లగొండ, జులై 23 — రాష్ట్ర చేనత శాఖ మంత్రి శ్రీ రాజారామ్ ఇటీవల ఇక్కడ మాటాడుతూ, నేత పనివారు తమ సమస్యల పరిష్కారానికి మార్గాన్ని సూచిస్తూ దాటిని ప్రభుత్వానికి తెలియజేయవలసిన అన్నారు.

అయన చౌటుప్పల్ నేతపనివారి సొసైటీలో మరమగ్గాలకి ప్రారంభోత్సవం చేస్తూ అలా అన్నారు.

రాష్ట్రంలో 12,400 మరమగ్గాలను మంజూరుచేయగా కేవలం 900 మాత్రమే ఏర్పడినట్లు అయన పేర్కొన్నారు.

వివాహ మహోత్సవాలు

పెద్దాపురం, జులై 23 — అమెరికాలో వియన్నా ఎయిర్ లైన్స్ ప్రముఖ ఉద్యోగి శ్రీ దూర్వాసుల వెంకటరావు పోలీసు, నానికి మాజీ కాసు సభ్యులు శ్రీ కేపులు శ్రీ దూర్వాసుల వెంకటసుబ్బారావు ద్వితీయ కుమారుడు, నందాలల వి సిండికేట్ బ్యాంకు అసిస్టెంట్ మేనేజరు చిరంజీవి వేదాంతానికి అమలాపురం ప్రముఖుల శ్రీ కొండూరి శ్రీరామారావు ద్వితీయ పుత్రిక సౌభాగ్యవతి సూర్యకళకు ఒకటవ తేదీ రాత్రి రాజమండ్రిలో వివాహమహోత్సవం వైభవోపేతంగా జరిగినది. పెక్కుమంది ప్రముఖులు వధూవరులను ఆశీర్వదించారు.

* * *

హిందూపురం, జులై 23 — చౌటుపల్లి అయిదవ తేదీన రైతుపేట శ్రీ కె. వి. అంజినప్ప తృతీయ పుత్రి సౌభాగ్యవతి సరస్వతమ్మకు, హిందూపురానికి చెందిన చిరంజీవి కె. టి. అశ్వత్థనారాయణప్పకు వైభవోపేతంగా వివాహమహోత్సవం జరిగినది. పెక్కుమంది ప్రముఖులు వధూవరులను ఆశీర్వదించారు.

* * *

లీమవరం, జులై 23 — స్థానిక తహశీల్దారు శ్రీ పి. వి. సుబ్బారావు కుమార్తె సౌభాగ్యవతి రాధవకుమారికి హైదరాబాద్‌కు చెందిన శ్రీ తాడిమళ్ళ వెంకటేశ్వరరావు జ్యేష్ఠ కుమారుడు, హైదరాబాద్ సిటీ బ్యాంకు చెక్కింగ్ ఆఫీసరు చిరంజీవి రామకృష్ణకు ఇటీవల ఇక్కడి టి. టి. డి. కళ్యాణమండపంలో వైభవంగా వివాహం జరిగినది. అనేకమంది ప్రముఖులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు. పండిత సన్మానం జరిగినది.

* * *

పెద్దాపురం, జులై 23 — రామచంద్రపురం తాలూకా కడియం ప్రముఖుల శ్రీ అన్నం దేవల సత్యం మూడవకుమార్తె సౌభాగ్యవతి భూలక్ష్మికి అదే తాలూకా కరప ఎర్రంపాలెం ప్రముఖుల కీ. శే. శ్రీ దేవరకొండ వీరాస్వామి కుమారుడు చిరంజీవి వీరాగోపాలరావుకు నాలుగవ తేదీ రాత్రి కడియంలో వైభవంగా వివాహమహోత్సవం జరిగినది. వధువుడు ప్రముఖుల వధూవరులను ఆశీర్వదించారు.

* * *

బళ్ళారి, జులై 23 — స్థానిక ప్రముఖుల శ్రీ కామినేని కాకేశ్వరరావు ప్రథమ పుత్రిక సౌభాగ్యవతి కాయితలకు మోటమగూడుకు చెందిన శ్రీ మందవ సత్యనారాయణ కుమారుడు చిరంజీవి దాకరు వీరభద్రరావుకు ఇటీవల బళ్ళారి వైభవోపేతంగా వివాహమహోత్సవం జరిగినది. పెద్దమంది ప్రముఖులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

తాడేపల్లిగూడెం బస్ ప్రయాణీకుల చిక్కులు

తాడేపల్లిగూడెం, జులై 23 — ఆర్. టి. సి. బస్సుల సంఖ్య పెరిగినప్పటికి తీరాంధ్రంలో బస్ సౌకర్యాలు పెరగలేదు. అన్ని ప్రాంతాలకు తగినన్ని బస్సులు ఏర్పడలేదు.

వీటికి లేదు మాటాడేదు. పత్తులపాలెం, పోలవరం, నందమూరు, భీమవరం రూటులో బస్సులను తగ్గించారు. సరిగంగా ప్రయాణీకులు బాగా పేచీ పుండవలసి వస్తున్నది.

తాడేపల్లిగూడెంలో కొత్తపేట్ల రోడు మీద నడవడం కూడా ఇబ్బందిగా వుంది.

ఆర్. టి. సి. బస్సులలో రెట్టి పెరుగుదల వల్ల ప్రయాణీకులు విరసన తెలుపుతున్నారు.

నల్గొండలో పశుసంవర్ధకులపై గోష్ఠి నిర్వహణ

నల్గొండ, జులై 23 — నల్గొండజిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ఇక్కడ పశుసంవర్ధకులపై ఒక గోష్ఠిని నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ రీజనల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మురళీ మనోహరస్వామి అధ్యక్షత వహించారు.

డాక్టర్ దివాకర్ మనేకర్, డాక్టర్ మధుకర్ రెడ్డి, డాక్టర్ మహమ్మద్ నూరుద్దీన్ వివిధ పశువ్యాధులపై వక్తృత్వం జరిపారు.

పాల పశువులలో పరిచేసే విధ్వంసకర అనే ఫైండ్ సర్జన్ కు గెడ్డెపు పోలా చల్కలిదా లని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

కొద్దిలో తప్పిన పెద్ద బస్సు ప్రమాదం

నంద్యాల దగ్గర సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, జులై 23 — మొన్న ఇక్కడకు రెండు మైళ్ళ సమీపాన ఎంతెనమీద ఆర్. టి. సి. బస్సు కొద్దిలో పెద్ద ప్రమాదాన్ని తప్పించుకొన్నది.

బద్వేలునుంచి కర్నూలుకు వెళుతున్న ఈ బస్సులో 60 మంది ప్యాసింజర్లు వున్నారు.

బస్సు వంతెనమీద వెళుతున్న సమయాన ఒక స్త్రీ ముందు నడుస్తూ వెళుతున్నది. డ్రైవరు ఎంతసేపు హారన్ వేసినా ప్రక్కకు తొలగక బస్సు దగ్గరకు సమీపించిన తరువాత ఆమె అటు ఇటు ఎడుగెత్తి వందున డ్రైవరు ఆమెను రక్షించబోగా బస్సు వంతెనకు గుద్దుకొని వంతెన గోడ పడిపోయి, బస్సు ముందు చక్రం వంతెన దాటి అవతలికి వెళ్ళి బస్సు ఆగిపోయినది.

బస్సులోని ప్రయాణీకులకు ఎటువంటి గాయాలు తగులలేదు. కాని వారు క్రిందకు దిగేటట్టు తలుపు తీస్తే అవతల పుస్తం వున్నందున క్రిందకు దిగడానికి వీలులేక ప్రయాణీకులు భయభ్రాంతులయ్యారు.

ఆ బస్సులోనే ప్రయాణిస్తున్న లారీ డ్రైవరు ఒకరు వెంటనే "పేపీకార్" సహాయంగా తెచ్చి ప్రయాణీకులను సురక్షితంగా క్రిందకు దిగమన్నారు.

ఇక్కడ అడుగుల ఎత్తునుంచి బస్సు ఏటిలో పడకుండా రక్షించబడినారు.

ఈ ప్రమాదానికి కారణభూతులైన ఆ స్త్రీకి చెప్పుడు వున్నదని ఆ తరవాత తెలిసింది.

ఈ ప్రమాదం వలన అరు గంటలపాటు రాకపోకలు బంద్ అయ్యాయి.

ఆర్ అండ్ ఆర్ సేవ ద్వారా ప్రమాదానికి గురయిన బస్సును ఇవతలికి తీసివేశారు.

హైదరాబాద్‌వద్ద అంబేద్కర్ స్మారక భవనాల నిర్మాణం

స్థలంకోసం ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 23 — అరవిందుని కళకళయంతి ఉత్సవాలు ఆంధ్రప్రదేశ్ కమిటీ ఇక్కడ ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన సమావేశంలో ఒక ధ్యానమందిరం, అతిథి గృహం, ఒక అధ్యయన కేంద్రం మొదలైనవాటితో ఒక అరవిందుడి దర్శనాన్ని ఏర్పాటుచేసే అంశం గురించి పరిశీలించింది.

అరవిందుడి కళ్ళకు విశ్రాంతినిచ్చేటట్టుగా హైదరాబాద్ నగరం చుట్టుప్రక్కల అనువైన స్థలాన్ని కేటాయించవలసిందిగా సమావేశం కోర్కెను పార్టీతో పరిశీలించడానికి ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అంగీకరించారు. ఈ కమిటికి ముఖ్యమంత్రి శ్రీ పి. వి. అధ్యక్షులు.

ప్రభుత్వ శాఖలలో సమన్వయలోపం

ఉన్నతాధికార సంఘానికి గ్రామసేవకుల, నాయకుల ఫిర్యాదు

ఖమ్మం, జులై 23 — ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో పంచాయతీరాజ్ కార్యక్రమాలు అమలుకావడంలో విపరీతమవుతున్నాయని పంచాయతీరాజ్ సంస్థల పరిశీలన జరపడానికి ప్రభుత్వం నియమించిన ఉన్నతాధికార సంఘానికి రాష్ట్ర గ్రామసేవకుల సంఘం అధ్యక్షులు శ్రీ టి. బాబూరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. అనంతరాములు ఇటీవల ఇక్కడ ఒక వినతిపత్రంలో తెలియజేశారు.

జిల్లా స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలలో పంచాయతీల అస్తిత్వానికు సముచిత స్థానం అధికారులు ఇచ్చి జిల్లా పరిషత్ అధికారి పర్యవేక్షణలో వుండాలనివారు సూచించారు.

పెనుమర్తి హరిజన కాలనీ ప్రారంభోత్సవం

కాకినాడ, జులై 23 — ఇక్కడికి 15 కిలోమీటర్ల దూరానవున్న పెండుర్తి గ్రామంలో వెంకటేశ్వర నగర్ పేరిట నిర్మించిన హరిజన కాలనీకి రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ ఎ. కృష్ణస్వామి మొన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ సయ్యద్ హైదర్ రజా అధ్యక్షతవహించారు. ఈ కాలనీలో రూ 73 800 ల అప్పుతో 41 ఇళ్ళు నిర్మించినట్లు తెలియజేశారు.

కాలనీలో కల్పించిన సౌకర్యాల గురించి వివరిస్తూ, కాలనీవాసులకు 10 వేల రూపాయల అప్పుతో మంచినీటి వసతి కల్పించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. హరిజనవాడలకు కూడా తాత్కాలికంగా వీధి దీపాలు ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు.

తొలుత గ్రామం సర్పంచ్ శ్రీ కె. వెంకట్రావు అతిథులకు స్వాగతం చెప్పి కాలనీ నుంచి తాళ్ళూరుపాకి రెండున్నర మైళ్ళ పొడవు రోడు నిర్మించవలసిన అవసరాన్ని వివరించారు.

కాలనీకి, గ్రామానికి కల్పించవలసిన రవాణా సౌకర్యం గురించి అయన పేర్కొన్నారు. బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా వున్న కుగ్రామాలకు కూడా కమ్యూనికేషన్ సౌకర్యాలు కల్పించాలని సామ్లకోట సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. వి. సోమరాజు జిల్లా కలెక్టర్లను కోరారు.



గుడివాడలో ఒక రైస్ మిల్లులో నిల్వ వుండిపోయిన ఉప్పుడు బియ్యం బస్తాలు

వరంగల్లు జిల్లాలో మంచినీటి కొరత

—అనావృష్టి ఫలితంగా

వరంగల్, జులై 23 — ఈ సంవత్సరం వృష్టి ఋతువులో పరిమిత వర్షాలు పడి కారణాన వరంగల్లు జిల్లాలో వి రైతులు అందోళన చెందుతున్నారు. వర్షాభావంవల్ల అన్ని చెరువులు, కుంటలు, నీళ్ళు లేక ఎండిపోయాయి. జిల్లాలో పలు గ్రామాలలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా వున్నది.

వరంగల్ జిల్లాలో పెద్ద గ్రామాలలో మంచినీటి కొరత తీవ్రంగా వుందని, గ్రామాలలోని ప్రజలు త్రాగడానికి నీరు దొరకక ఇబ్బంది పడుతున్నారని "ఆంధ్రజ్యోతి" ప్రతినిధి తెలుసుకున్నారు. గ్రామాలలో వర్షగ్రాసంకూడా దొరకడంలేదని, తోటలు ఎండిపోతున్నాయని, పునాస పంట పైర్లు ఎండిపోయే స్థితిలో వున్నాయని అయన పేర్కొన్నారు.

పెసర పైరు తెగుళ్ళవల్ల దెబ్బతినిపోయాయని, జొన్నపంట ఎదుగక పైర్లు దాదాపు ఎండిపోయినదేనని అన్నారు.

ఈ జిల్లాలో వి రైతులు ఎండిపోతున్న తమ పైర్లను చూచుకొని కన్నీళ్ళు కుమిలిపోతున్నారని, ఇకనైనా వర్షం పడుతుందో లేదోనని ఆశతో మేటిమీటికి ఆకాశం వంక తేరిపారచూపడం జరుగుతున్నది.

నిడుదు వరంగల్లు జిల్లాను అనావృష్టి ప్రాంతంగా పరిగణించడం జరిగింది. కడచిన 10 సంవత్సరాలుగా జనగామ, వరంగల్లు, మహబూబాబాద్, కొత్తగూడెం అనావృష్టికి లోనవుతున్నాయి. వరంగల్లు జిల్లా కలెక్టరు రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లాలోని అనావృష్టి పరిస్థితి గురించి వివరించినప్పటికి ప్రభుత్వం ఇంతవరకు కొత్తగా వచ్చిన సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకోలేదు.

వరంగల్లు జిల్లాలోని అనావృష్టి ప్రాంతాలలో సహాయ పనులు ప్రారంభించడానికి 40 లక్షల రూపాయలు, ఆ ప్రాంతాలలోని ప్రజలకు ఆరుగ సహాయం చేయడానికి రు. 20 లక్షలు మంజూరు చేసినట్లు అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

పుష్కలంగా ఒకవేళ వర్షాలు కురిసే పైర్లు వెయడానికి కొత్తతోటలు పెంచడానికి గాను రైతులకు విత్తనాలు లేవని చెప్పబడుతున్నది.

జిల్లాలో అహారధాన్యాల కొరత కూడా తీవ్రతట్టు తెలుస్తున్నది. గ్రామాలలోని రైతులు, వ్యవసాయ కూలీలు నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడింది వరంగల్లు జిల్లాలో కొద్ది సంఖ్యలో వున్న చౌక దుకాణాలకు ఆహార ధాన్యాలు సమృద్ధిగా సరఫరా కావడంలేదు. జిల్లాలోని గ్రామాలలో సహాయ కార్యక్రమాలు కొనసాగించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

తూర్పుగోదావరిలో రైతుల బుజాలు

ప్రభుత్వానికి రైతు రక్షణ సంఘం అధ్యక్షుని వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, జులై 23 — తూర్పు గోదావరి జిల్లాలో వి నాలు కొనలేదే పెంట్ల ధాన్యాలకు, 13 రూపాయి తగ్గి ధాన్యాలు కొనుగోలు నుంచి వ్యవసాయ కూలీల జీతాలు అనేవి వసూలుచేయడానికి మొరటు పట్టుతున్నారని అయన సూచించారు.

తమ సమస్యను కొంతయినంగా పరిష్కరించుకోవాలని అయన అన్నారు.

అంతకుముందు శ్రీ ఎం. సుబ్బరాయుడు కవి ప్రార్థన తరువాత శ్రీ జి. దాసకృష్ణమూర్తి వ్యాగతం చెప్పారు. శ్రీ జి. వి. కె. మల్లికార్జునరావు తమ అధ్యక్షోపన్యాసంలో ఉద్యోగుల సమస్యల గురించి వివరించారు.

కార్యనిర్వాహక సంఘం సభ్యులు శ్రీ ఎ. శ్రీరాములు కూడా ఉద్యోగుల ఇబ్బందులను గురించి చెప్పారు.

ఈ కింది సభ్యులతో కూడిన కార్యవర్గం ఎన్నికయింది.

శ్రీ జి. వి. కె. మల్లికార్జునరావు అధ్యక్షులు, శ్రీ జి. దాసకృష్ణమూర్తి ఆనరేరియస్ అధ్యక్షులు, శ్రీ కె. వి. ఎస్. ప్రకాశరావు ఎస్. వి. పోషేశ్వరరావు జి. సత్యనారాయణమూర్తి, జి. వి. రామచంద్రరాజు, ఉపాధ్యక్షులు, ఎం. వి. రామచంద్రరావు ప్రధాన కార్యదర్శి వి. పుష్పోత్తమరావు, కోశాధికారి, టి. ఆదినారాయణ, కమిటీ వి. రామకృష్ణ సంయుక్త కార్యదర్శులు.

'రెవిన్యూ శాఖలో మార్పులు అవసరం'

పశ్చిమ గోదావరి కలెక్టరు సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, జులై 23 — రెవిన్యూ శాఖలో తీవ్రమైన మార్పులు అవసరమని పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజు రెవిన్యూ సర్వీసెస్ సంఘం వార్షిక సమావేశాలను ప్రారంభిస్తూ సూచించారు.

ఉద్యోగులు తమ దృక్పథాన్ని మార్చుకుని తమ విధులను సత్వరం నిర్వహించాలని అయన సూచించారు.

తమ సమస్యలు కొంతమేరకు పరిష్కరించుకోవాలని అయన అన్నారు.

అంతకుముందు శ్రీ ఎం. సుబ్బరాయుడు కవి ప్రార్థన తరువాత శ్రీ జి. దాసకృష్ణమూర్తి స్వాగతం చెప్పారు. శ్రీ జి. వి. కె. మల్లికార్జునరావు తమ అధ్యక్షోపన్యాసంలో ఉద్యోగుల సమస్యల గురించి వివరించారు.

కార్యనిర్వాహక సంఘం అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు కూడా ఉద్యోగుల ఇబ్బందులను గురించి చెప్పారు.

ఈ కింది సభ్యులతో కూడిన కార్యవర్గం ఎన్నికయింది.

శ్రీ జి. వి. కె. మల్లికార్జునరావు అధ్యక్షులు, శ్రీ జి. దాసకృష్ణమూర్తి ఆనరేరియస్ అధ్యక్షులు, శ్రీ కె. వి. ఎస్. ప్రకాశరావు ఎస్. వి. పోషేశ్వరరావు జి. సత్యనారాయణమూర్తి, జి. వి. రామచంద్రరాజు, ఉపాధ్యక్షులు, ఎం. వి. రామచంద్రరావు ప్రధాన కార్యదర్శి వి. పుష్పోత్తమరావు, కోశాధికారి, టి. ఆదినారాయణ, కమిటీ వి. రామకృష్ణ సంయుక్త కార్యదర్శులు.

వరంగల్, జులై 23 — ఎటూరునాగారం సమితి కార్యవర్గానికి ఉద్యోగుల సమస్యల సమావేశం ఇటీవల జరిగింది. ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకోగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు శ్రీ అబ్దుల్ రహీం, కార్యదర్శులు శ్రీ ఎం. రాజయ్య, కోశాధికారి: శ్రీ వరహాయ్యర్, సహాయ కార్యదర్శులు శ్రీ బి. రామచిలుదరి, మహమ్మదీపేటికి కోశాధికారి శ్రీ ఎ. చిన్నయ్య.

పశ్చిమ గోదావరి జిల్లాలో బియ్యం ధర పెరుగుదల

తాడేపల్లిగూడెం, జులై 23 — పశ్చిమ గోదావరి జిల్లాలో అహార ధాన్యాల ధరలు నిరంతరంగా పెరిగిపోతున్నాయి.

బియ్యం, ధాన్యం ఎగుమతులు పెంచనే నిలిపివేయాలని ప్రజలు భావిస్తున్నారు.

1 వ సంవత్సరం అరోజు నుంచి, ధరలు నిరంతరంగా పెరుగుతున్నందుకు నిల్వ మదుపాదారులతో పాటు వ్యాపార వర్గాలవారు కూడా ప్రభుత్వాన్ని నిందిస్తున్నారు.

అక్కడ్డు ది. జులై 8 రకం బియ్యం ఎగుమతికి అనుమతిలేదనాని అంటున్నారు.

1 వ సంవత్సరం అరు మాసాల నుంచి ధరలు పెరుగుతూ ఈనాటి ఇప్పుడే పెరిగిపోయినవి.

ఇప్పటి పరిస్థితులనుబట్టిచూస్తే ముందు ముందు దాని ఇప్పుడు ఎర్రగేదలు కనపడుతున్నది.

ధాన్యం 75 కె జి అక్కడ్డు 60, జయ, ఐ ఆర్-8 58. మసూరి 68. పన్నుకృష్ణ కాటుకలు 61, కిడిసి పాండా 72; బంగారు లగెడ 56 నుంచి 53 వరకు 45. రత్న, హంస 51.

బియ్యం దరలు, 74 కె జి లు అక్కడ్డు 95; జయ ఐ ఆర్-8 82. పన్నుకృష్ణ కాటుకలు 98 చిక్కిసాండా 102.

తాడేపల్లిగూడెం వివరాలప్రకారం ధరలకు బియ్యం కొనడానికి పెద్ద ఇబ్బందులు ఒంటిపూట భోజనంతో వుంటున్నట్లు తెలుస్తున్నది.

కాకినాడలో ధాన్యం ధర పెరుగుదల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, జులై 23 — కొత్త ధాన్యం ఇంకా రాకపోవడంతో ఇక్కడ ధాన్యం ధర నిరంతరంగా పెరిగిపోతున్నది.

కడచిన వారంలోనే రాయధాన్యాల ధర కిలో గ్రాము 30 నుంచి 50 పైసల కు పెరగడంతో ప్రజలు అందోళన చెందుతున్నారు.

జీవనవ్యయం పెరిగిపోవడంతో పల్లెల్లో రైతులు పంటలు కుటుంబాలు, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు అనారోగ్యకరమైన భోజనంవల్ల కలిగే వ్యాధులతో బాధపడుతున్నారు.

ఇప్పుడు ఒక్కసారి వంటి ధాన్యం 50 కిలో గ్రాము బస్తా 87 రూపాయలకు అమ్ముతున్నారు. అక్కడ్డు ధర బస్తా 65 రూపాయలు. ఇది కనిష్ఠ వారంకంటే మూడు రూపాయలు పెరిగింది.

జులై 15 వ తేదీన ఇక్కడ మిల్లర్లు, వర్తకులు మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం మిల్లరు (500 క్వింటాళ్ళ మేరకు బియ్యం, 2500 క్వింటాళ్ళ పన్ను బియ్యం పట్టుకు కావలసివుంది ముతక బియ్యం క్వింటాల్ వందరూపాయలు, సన్నరకం 113 రూపాయలు.

వస్త్ర విక్రేతల సంఘానికి భవనం

తునిలో ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తుని, జులై 23 — నూతన తుని వస్త్ర సంఘం అనే వాణిజ్యోత్సవం ఇటీవల తుని పురవీధుల వెంబడి అధ్యక్షులు శ్రీ రాకా రాజారావు అధ్యక్షతన ఆ సంఘం వారి ఎదనలో జరిగింది.

ఈ సంఘ భవనానికి శ్రీ రాకా బుల్లిబాబు ప్రారంభోత్సవం చేశారు

సంఘం అధ్యక్షులు శ్రీ బూరేడి వర హాలు వ్యాగతం ఎ కారు.

శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు, శ్రీ విద్యాసాగరరావు, తదితరులు సభలో ఉపన్యసించారు.

కీ. శే. శ్రీ మామిడి వెంకటరమణ ఇచ్చిన భూమి విలువతో భవనాన్ని నిర్మించి అయన పేరు పెట్టవలసిన అధ్యక్షులు సూచించారు.

కార్యదర్శి శ్రీ మూలపాటి సత్యప్రభరావు వివేదికను సమర్పించారు

ఈ సంవత్సరానికి శ్రీ తుంబపాటి సత్యప్రభరావు అధ్యక్షులుగా శ్రీ మల్యాలరావు కార్యదర్శిగా ఎన్నికైనారు.

తాడేపల్లిగూడెం కాలేజిలో ఎన్నికలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, జులై 23 — నాగిన ప్రభుత్వ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యార్థి అధ్యక్షుడుగా రవిగా అధ్యక్షుడుగా రవిగా వున్నారు.

దరఖాస్తు పారాలు, మార్కుల జాబితా పత్రాలు అందుకున్నవారు విద్యార్థులు, తదితరులు అంటున్నారు.

గత సంవత్సరంలాగే ఈసారి కాలేజిలో కాక, స్టేట్ బ్యాంకులో చలాన సమర్పణ ఇబ్బందిగా వున్నదని అంటున్నారు

రాజమండ్రిలో సుబ్బరాజులు సన్మానం

తాడేపల్లిగూడెం, జులై 23 — తాడేపల్లిగూడెం సుబ్బరాజులు ఇటీవల ఇక్కడ సన్మానం జరిగింది. సభకు శ్రీ వి. జి. కె. మూర్తి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు వి. ఆర్. రెడ్డి, పి. ఆర్. రావు ఎ. ఎస్. రాజు ప్రభృతులు ప్రసంగించారు.

ప్రభుత్వ విధానాల అమలుకు బ్యాంకి ఉద్యోగుల సహకారం

స్టేట్ బ్యాంకి సూపర్‌వైజింగ్ అధికారుల సంఘం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 23 — బలహీన వర్గాలకు, పన్నుకాని రైతులకు, చిన్న చిన్న వ్యాపారస్తులకు, పారిశ్రామికులకు ఆర్థిక సహాయం చేయాలన్న ప్రభుత్వ విధానాలను సత్వరంగా అమలు జరుపుటకు బ్యాంకి ఉద్యోగులు సహకరించాలని స్టేట్ బ్యాంకి సూపర్‌వైజింగ్ అధికారుల సంఘం మొన్న విజ్ఞప్తి చేసింది.

ఈ సంఘం అధ్యక్షులు శ్రీ సి. కోదండ్యా అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఈ సంఘంలో బ్రాంచి మేనేజరు, అక్కౌంటెంట్లు, పిలు అసిస్టెంట్, చీఫ్ కాషియర్లు, హెడ్ కాషియర్లు, ఎగ్జిక్యూటివ్ అధికారులు, తదితరులు సభ్యులుగా వున్నారు.

అతిసారంవల్ల అయిదుగురి మృతి

నంద్యాల, జులై 23 — ఇక్కడకు అరు మైళ్ళ సమీపానవున్న బుక్కాపురం, తిమ్మాపురం గ్రామాలలో అతిసార వ్యాధి వలన అయిదుగురు మరణించినట్లు తెలియవచ్చినది.

ఆంధ్ర హోమియోపతి మెడికల్ ప్రమాణ్ అసోసియేషన్ వారు అక్కడకు వెళ్ళి 12 మంది వ్యాధిగ్రస్తులకు మందులు ఇచ్చి నయం చేశారు.

మరి 1,200 మందికి వ్యాధి నిరోధక మందులను ఇచ్చారు.

పుష్పగిరి పిలరవ రకపు పత్తి చర్చించి నిల్వలు జప్తు

కొత్తగూడెం, జులై 23 — స్థానిక విద్యుత్ శాఖాధికారి శ్రీ రామబ్రహ్మచారి మొన్న ఇక్కడకు సమీప పైళ్ళ దూరానవున్న పుష్పగిరిపూర్ గ్రామంలో ఒక చర్కెర, బియ్యం చిల్లర వర్తకుని దుకాణానికి అకస్మికంగా వెళ్ళి ఆ దుకాణంలో మూడు క్వింటాళ్ళ చర్కెర నిల్వలు లభించి వున్నట్లు తనిఖీ చేశారు.

ఆ దుకాణదారుడు నిలువలో వున్న మొత్తం నిల్వలను అయన వశపరచుకున్నట్లు తెలియచేసినది.

పెనుమర్తిపై హరిజన కాలని ప్రారంభం

కాకినాడ, జులై 23 — తూర్పు గోదావరిలో వెనుకబడిన తరగతులు, తరతరాలు చెందినవారి నిమిత్తం నిర్మించిన పేల ఇళ్ళలో దాదాపు సంవత్సరకాలం వున్న అయ్యాయని జిల్లా కలెక్టర్ శ్రీ సయ్యద్ హైదర్ రజా తెలియజేశారు.

ఇక్కడికి 16 కి. మీ. దూరంలో వున్న పెండుర్తి వద్ద 41 గృహాలతో నిర్మించిన ఒక హరిజన కాలనీకి రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఎ. కృష్ణస్వామి కడచిన గురువారంనాడు ప్రారంభోత్సవం చేశారు.

ఈ కాలనీలో నివసించేవారికి కొన్నిరకాల మొక్కలు నాటించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చెప్పారు.

గోదావరిఖని విరక సంఘం కార్యవర్గం

గోదావరిఖని, జులై 23 — కరీంనగర్ జిల్లా, గోదావరిఖని వర్తక సంఘానికి ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు

అధ్యక్షులు: శ్రీ ఎ. మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీ తులసీదాసు, గిరిధరీలాల్, కార్యదర్శి: శ్రీ జి. మురళి, సహాయ కార్యదర్శి శ్రీ సి. వైకుంఠం, కోశాధికారి శ్రీ బి. రాజిరెడ్డి.

ఖమ్మంలో శ్రీ కె. సి. హెచ్. వెంకటరమణ అభిమానం

ఖమ్మం, జులై 23 — ఈ నెల 14 వ తేదీన ఇక్కడ శ్రీ కేసీ హెచ్. వెంకటరమణ అధ్యక్షులు శ్రీ కె. సి. హెచ్. వెంకటరమణ వ్యాపారంలో హాలాన్నిగా కొలవిస్తూ చేస్తారు. అయన వయస్సు 74 సంవత్సరాలు.

కరీంనగర్ జిల్లాలో అధ్యాపకుడు, విద్యార్థి సంఘాల సంయుక్త అధ్యక్షుడు అయిన నిధి పరిచారు. వక్తలు విద్యార్థులు ప్రొ. వెంకటరమణ కావించిన సేవలకు వివరించారు

సత్యవరం ఎండాడీ కాలనీ

ఖమ్మం, జులై 23 — ఖమ్మం జిల్లా పరిధి సమితికి చెందిన సత్యవరం ఎండాడ కాలనీకి జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. రామారావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

ఈ కాలనీ నిర్మాణానికి 14 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరుచేసింది. మూడు వేల మహాయాల ఖర్చుతో ఈ కాలనీలో రోడ్లు నిర్మించారు. కాలనీకి కుటుంబాలందరికీ ఉచితంగా కొబ్బరి మొక్కలు పంపిణీ చేశారు సమితి అధ్యక్షులు శ్రీ వి. మధుసూదనరావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

ఆకాశవాణి

మంగళవారం, జులై 25

విజయవాడ (357.1 మీటర్లు)

ఉ॥ 6 55 ప్రబోధ గేయాలు 7.15 లలిత సంగీతం 7.45 సంగ

థైమెట్ * 10-జి

అమూలాగ్రంగా రక్షణ సమకూరుస్తుంది.

ఎందుకంటే, తెగుళ్ళు, క్రిమి కీటకాదులు మీ పంటను పాడుచేసే ఊహించని నష్టం కలిగించే ముందే, మీ పంట రక్షణకు కావలసిన ముఖ్యావసరాలను థైమెట్ 10.జి పార్యం చేయగలదు. సుమారు 60 దేశాలలో పరీక్షించిన థైమెట్ 10.జి ప్రతి వ్యవసాయదారుడు ఎదుర్కొనే తెగుళ్ళ సమస్యలకు మిత వ్యయముతో వ్యయమైన పరిష్కారం

సయానమిడ్ ప్రపంచమంతటా వ్యవసాయ వ్యవస్థకు సేవచేస్తుంది.

వ్యవసాయ విభాగం:

సయానమిడ్ ఇండియా లిమిటెడ్

పి. టి. బాక్స్ నెం. 9109. బొంబాయి-25.

★ అమెరికన్ సయానమిడ్ కంపెనీవారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు



పాపిష్టి ధనంకోసం!

కన్నతల్లితో సమానమయిన వదినగారి మానాన్ని హరించాడు, సోదరుడిని హత్య గావించాడు, కట్టుకున్న యిల్లాలిని విధవ చేశాడు, కన్నకొడుకు భవిష్యత్తు బజారుపాలు చేసిన నరరూప రాక్షసు డెలాగైనాడు చూడండి!

జైశంకర్ అండ్ కంపెనీవారి

కోడలుపిల్ల

సౌందర్యబాబు, లక్ష్మీకాంతమ్ లక్ష్మీ ఫిలింస్ రిలీజ్

వైద్య నిపుణుల రాక

చర్మ వ్యాధులు, ఆస్త్మా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన వైద్యుడు డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు (ఆర్.ఎం.పి. (ఇండి) ఎస్.ఎం.పి.) క్రింది కేంద్రములకు ప్రతినెల వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చలు, మేహమచ్చలు, నపాపేహం, ఆస్త్మా, దగ్గు, రొమ్ముకానం, నరముల బలహీనత, ధాతు బలహీనత, జీవితి సుఖం లేనివారు వెంటనే మా వైద్యులను సంప్రతించి మందులు పుచ్చుకొనండి.

పర్యటన కార్యక్రమం

సంప్రదించేవేళ ఉ॥ 8 నుండి సా॥ 4 వరకు – సంప్రదింపునకు ఫీజు రు. 5.00

ప్రతి నెల	బసచేసే ప్రదేశం
24	గుంటూరు–ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్.
25	నరసరావుపేట–శ్రీ శ్రీనివాస లాడ్జ్, కాలూకా ఆఫీసు వద్ద.
26	ఒంగోలు – హోటల్ అభిలాష, మెయిన్ రోడ్.
27	నెల్లూరు – శ్రీ కోమల లాడ్జ్, జె. ఎ. విధి.
28	తిరుపతి – హోటల్ రీమాస్, రైల్వే స్టేషన్ వద్ద.

Karthikeya Vaidyasalai,
PALANI, Tamil Nadu

సరికొత్త, ఉత్తేజమునిచ్చు, అద్భుతమైన

ప్రజాదరణగల పోటీ ప్రకటన

(101 బహుమతులు) ఎంట్రీ ఫీజు ఉచితము

ఇప్పుడే ప్రవేశించండి. మీ తెలివితేటలను సాధారణముగా ప్రదర్శించి, బహుమతిని తప్పకుండా గెలుచుకోండి. బహుమతులన్నియు ఎప్పటికప్పుడు పంపబడును. మొదటి బహుమతి: ఒక వెస్పా స్కూటర్ లేక ఆల్రెడ్ రెఫ్రిజిరేటర్. రెండవ బహుమతి: టేప్ రికార్డర్ లేక ఆటోమేటిక్ కెమెరా లేక రేడియో గ్రామ్. మూడవ బహుమతి: (90) 'యాషికా మోపాడ్ టింప్స్' 3 బ్యాండ్ పోర్టబుల్, ఆల్‌వర్ల్డ్ ట్రాన్‌సిస్టర్, ధర రు. 275. నాల్గవ బహుమతి: (9) 'యాషికా స్పెషల్ టింప్స్' పోర్టబుల్ 3 బ్యాండ్ ఆల్‌వర్ల్డ్ పోర్టబుల్ ట్రాన్‌సిస్టర్, ధర రు. 270.

14 నిండి 29 అంకెల మధ్యగల యే అంకెలైనా పైన తెలుపబడిన కాలీలో గుర్తించి వాని మొత్తం 86 అడ్డముగా, నిలువుగా, అయ మూలగా వచ్చునట్లు పూర్తి చేయు లెను. ప్రవేశ రుసుము: ఎంట్రీ ఫీజు లేదు.

ఈ పోటీ ప్రజాదరణ కొరకు నడుపబడుతున్నది. ఎంట్రీ ఫారములు అందుకొనుటకు ఆఖరు తేది 10-8-72. ఫలితములు తేది 11-8-72. 82 మొత్తము గల ఈ క్రింద గడియలను ఉదాహరణకు యివ్వడ మైనది.

20	25	13	24
23	14	26	19
22	15	27	18
17	28	16	21

నిబంధనలు: (1) ఎంట్రీలు పంపుటకు పాదకాగితము ఉపయోగించండి. (2) వివరణలు, దిద్దుబాటు గైరేరాలు గల ఎంట్రీలు నిరాకరింపబడును. (3) ప్రమోటర్ల తీర్మానము అయిమైనది. పట్టబద్ధవంగా వ్యాయమైనది. ఈ పోటీ విషయంలో యితర ముఖ్యమైన షరతు. (4) ఎంట్రీ యొక్క పక్రమము మాయోక్క అఫీషియల్ సీల్డు సొల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితముగా మాడబ డును. (5) మొదటి బహుమతి (1) మా అఫీషియల్ సీల్డు సొల్యూషన్‌తో పక్రమముగా నున్నట్లు కనుగొనబడినదానికి యివ్వబడును. (6) రెండవ బహుమతి (1) పైన అడ్డముగా నున్న మూడు వరుసలలో సమానముగానున్న వారికి యివ్వబడును. (7) మూడవ బహుమతి (90) మా అఫీషియల్ సొల్యూషన్ యే వరుసలోగాని యే అంకెగాని సమానముగానున్న వారికి యివ్వబడును. (8) నాలుగవ బహుమతిని ప్రమోటరు సంతృప్తిగా నున్నట్లు తలంచిన (9) యెంట్రీలకు యివ్వబడును. (9) గెలుపొందిన వారు, సదరు బహుమతులను పొందుటకు పోస్టేజి, ప్యాకింగ్, లైసెన్సు ఫీజు వగైరాలను చెల్లించవలెను. (10) మూడవ మరియు వాలుగవ బహుమతులు పొందిన వారు పైన తెలుపబడిన విధులతో కూడా ట్రాన్‌సిస్టర్ ఖరీదులో సగము చెల్లించవలెను. (11) ఫలితము కొరకు 25 పైసల స్టాంపులు పంపవలెను. (12) మీ అడ్రసు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయండి. (13) ఒక వ్యక్తి ఒక యంత్ర మాత్రమే పంపవలెను. వదులుకోవద్దు! ఈ సదవకాశం వినియోగించుకోండి!

త్వరపడండి! మీ ఎంట్రీని ఉచితంగా పాదకాగితంపై వేడే పంపండి.

YASHICA SOUND (INDIA)
188-A. Hari Nagar Ashram, NEW DELHI-14

'ఆంధ్రజ్యోతి' కృషికి శ్రీ గుమ్మడి అభినందనలు

గుంటూరులో "పండంటి కాపురం" ప్రదర్శన సభలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, జులై 23— "ఆంధ్రజ్యోతి" ఆంధ్రప్రదేశ్ అగ్నిబాధితుల సహాయనిధికోసం మొన్నరాత్రి 9.30 గంటలకు ఆంధ్రప్రదేశ్ పిక్చర్స్‌వారి "పండంటికాపురం" శ్రీ కృష్ణపిక్చర్స్ పాటన్‌లో ప్రదర్శించారు.

ఆట మధ్యలో జరిగిన సభలో ప్రఖ్యాత సినీనటులు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు మాటాడుతూ "ఆంధ్ర ప్రదేశ్‌లో హోరెత్తి అగ్నిప్రమాదాలు జరిగాయి. "ఆంధ్రజ్యోతి" దిన పత్రికవారు ఇప్పటికి నుమారు లక్ష రూపాయిలను వసూలు చేసి ఇంకా వసూలు చేస్తున్నారు. ఇందుకు వారు అభినందనీయులు" అని అభిప్రాయపడ్డారు.

బాధపడిన వారి వెనుక మనం ఉన్నామనే ధైర్యాన్ని వారికి కలగచేయగలగుతున్నామని ఆయన అభిప్రాయపడ్డారు.

"ఈ కృషిలో "ఆంధ్రజ్యోతి" వారు, "పండంటి కాపురం" నిర్మాతలు, లక్ష్మీ ఫిలింస్‌వారు, థియేటరు యజమానులు పాల్గొన్నందుకు అందరికి అభినందనలు" అని శ్రీ గుమ్మడి పక్కాడించారు.

"సినిమావారు ఏ ఆపద వచ్చిన సహాయం చేయడానికి ముందుకి వస్తున్నారని చెప్పడానికి సంతోషిస్తున్నాను" అని ఆయన అన్నారు.

తొలత "ఆంధ్రజ్యోతి" మేనేజరు శ్రీ ఎస్. వెంకటేశ్వర్లు స్వాగతంపలుకుతూ, అగ్నిబాధితుల సహాయార్థం నిధిసేకరణను ప్రారంభించగా ఇప్పటికి లక్ష రూపాయలు అయి దని ఈ నిధిని ఇంకా ఎక్కువ చేయవలసిన పంకర్పించాడమని చెప్పారు.

ఈ కృషిలో "పండంటి కాపురం" నిర్మాత శ్రీ టి. హనుమంతరావు, లక్ష్మీ ఫిలింస్‌వారు, థియేటరు యజమాని శ్రీ బుర్రా రామయ్య డిస్ట్రిబ్యూటరు శ్రీ జి. కామరాజు నటులు శ్రీ కృష్ణ, శ్రీ ప్రభాకరరెడ్డి సహకారానికి శ్రీ వెంకటేశ్వర్లు ధన్యవాదాలను తెలుపుతున్నారు.

ఆదివారం గుంటూరు జిల్లా కలెక్టరుకు, కలెక్టరు పి. ఎం. కు జిల్లా కమర్షియల్ టాక్స్ ఆఫీసు వారికి వచ్చిన మిగతా యింపు ఇచ్చినందుకు, కృష్ణమహల్, అలంకార్ టాకీసు వారికి, టిక్కెట్లు విరివిగా కొనివచ్చి సహకరించిన ప్రేక్షకులకు కూడా శ్రీ వెంకటేశ్వర్లు తమ హార్దికమైన అభినందనలను తెలిపారు.

చిత్ర దర్శకులు శ్రీ లక్ష్మీదీపక్ పక్కాన్యాన్ని చేస్తున్న వారికి అందరూ తోడ్పడుతున్నందుకు తమకు సంతోషంగా ఉన్నదన్నారు.

'పండంటి కాపురం' చిత్రం యూనిట్‌తో ఇష్టాగోష్ఠి సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జులై 23— విజయవాడ అగ్నిబాధితుల సహాయార్థం "ఆంధ్రజ్యోతి", "పగాలాంధ్రి" దినపత్రికలు మంచి మనసుతో తలపెట్టిన కార్యక్రమంలో పాలొనేందుకు ఇక్కడికి వచ్చామని, ఇటువంటి పత్కార్యానికి తోడ్పడుతున్న 'పండంటి కాపురం' నిర్మాతలను అభినందిస్తున్నాను ప్రముఖ సినీనటుడు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు పిన్న ఇక్కడ పేర్కొన్నారు.

పండంటి కాపురం విడుదల సందర్భంగా పూర్ణా పిక్చర్స్‌వారు, ఇరువురి పిక్చర్స్ నిర్మాతలతో కలిసినటులతో, సాంకేతిక సిబ్బందితో ఒక ఇష్టాగోష్ఠి సమావేశాన్ని పిలిం డాబర్ హోటల్‌లో ఏర్పాటుచేశారు. పూర్ణా పిక్చర్స్ అధినేత శ్రీ టి. కామరాజు తొలుత స్వాగతం పలికారు.

పండంటి కాపురం చిత్రంలో హీరోగా నటించిన శ్రీ కృష్ణ ప్రసంగిస్తూ అందరి సహకారంతో దాదాపు తక్కువ వ్యవధిలో నిర్మించిన ఈ చిత్రం ప్రేక్షకుల ఆదరాభిమానాలు చూరగొనగలదని ఆశిస్తున్నట్లు చెప్పారు.

సంగీత దర్శకుడు శ్రీ వీరాజీ, శ్రీ రెంటాల ప్రసంగించారు.

ఇంకా ఈ సమావేశంలో శ్రీమతి విజయా నిర్మాత, నిర్మాత శ్రీ టి. హనుమంతరావు, దర్శకుడు శ్రీ లక్ష్మీదీపక్, సంగీత దర్శకుడు శ్రీ మద్దిపట్ల సూరి, ఎడిటరు శ్రీ కె. గోపాలరావు, పబ్లిసిటి శ్రీ మోహన్ కుమార్, ఎడ్మాంటన్ పిక్చర్స్ నిర్మాత శ్రీ టి. కేశవగిరిరావు, నటుడు శ్రీ జగ్గారావు పాల్గొన్నారు.

పూర్ణా పిక్చర్స్ మేనేజర్ శ్రీ మోహన్ రావు వందన సమర్పణ చేశారు.

మరణ శిక్ష రాజ్యాంగ విహితమా?

సెప్టెంబరు 11న సుప్రీమ్ కోర్టులో విచారణ ప్రారంభం

న్యూఢిల్లీ, జులై 23— మరణశిక్ష విధించడాన్ని సవాల్ చేస్తూ వచ్చిన అప్పీళ్ళపై అయిదుగురితో కూడిన సుప్రీమ్ కోర్టు కాన్‌స్టిట్యూషన్ బెంచ్ సెప్టెంబరు 11 వ తేదీన విచారణ ప్రారంభిస్తుంది.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10 Editor

విజయవాడ-బొంబాయి ఎక్స్‌ప్రెస్ రైలు

జంటమార్గం పూర్తికాగానే పరిశీలిస్తామని రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ హామీ

అవసరమైన పరికరాలు అందగానే బందరు, విజయవాడ మధ్య రైళ్ళ వేగం పెంచగలమని వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు, జులై 23—

జంట రైలుమార్గం పూర్తికాగానే విజయవాడ-బొంబాయి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రవేశపెట్టే విషయం పరిశీలిస్తామని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ టి. వి. శ్రీనివాసన్ చెప్పారు.

బందరు – విజయవాడ మధ్య రైలు మార్గాన్ని పటిష్టం చేస్తామని ఆయన చెప్పారు. ప్రస్తుత సితిలో ఈ మార్గంలో రైళ్ళ వేగం పెంచడం సాధ్యంకాదని, అవసరమైన పరికరాలు కలగకపోవడం రాగానే ఈ విషయం చూస్తామని ఆయన చెప్పారు.

బందరు స్టేషనును ప్రయాణీకులసౌకర్యార్థం మెచ్చివారి రహదారి బంగ్లా వద్దకు మార్చాలన్న మాట గురించి ప్రస్తావించి, మరొక వేపున అక్కడ నెలకొల్పే పనులలో కాయితపుల్లా కృషి చేస్తామని ఆయన చెప్పారు.

లయన్స్ క్లబ్ హాలులో జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ ప్రయాణీకుల సంఘం కృష్ణా జిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీ రామలింగేశ్వరరావు సమర్పించిన మెమొరాండంలోని అంశాలు ఆయన పై విధంగా చెప్పారు.

వస్తువుల రవాణా అధికం కావాలని, దక్షిణ మధ్యరైల్వే ఎర్రగుడి తరువాత ఈ ప్రాంతంలో వస్తువుల రవాణా బాగా పెరిగిందని శ్రీ శ్రీనివాసన్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో కరువు సంవత్సరం, ఇతర వనరులు సమృద్ధిగా వున్నాయని, మరింతగా పరిశ్రమలను నెలకొల్పాలని ఆయన సూచించారు.

ప్రయాణీకుల అవసరాలకు తగినట్టుగా రైళ్ళ రాకపోకల వేళలు మార్చుకుంటామని పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

వర్కాలో, తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లలో బందరు ప్రయాణీకులకోసం పెట్టు పెంచుతామని ఆయన చెప్పారు.

వారణాసిలో డీజిల్ ఇంజిన్స్ నెలకి నాలుగు మాత్రమే తయారవుతున్నాయని అందువల్ల స్టీమ్ ఇంజిన్ స్థానంలో డీజిల్ ఇంజిన్లు ఏర్పరచడం ఆలస్యమవుతున్నదని ఆయన చెప్పారు.

ప్రయాణీకుల అవసరాలను గురించి రైల్వే అధికారులకు తెలియజేయడంలో ఇటి సంఘం వార్త ముఖ్యమైనదని ఆయన అన్నారు.

పథకం అమలుకు వహించిన రాష్ట్రప్రయాణీకుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ భావరాజు నరసింహారావు, ప్రయాణీకులను మరింతగా ఆకర్షించడానికి తగ్గింపు టైకెట్లు ఇవ్వవలసిందిగా సూచించారు.

వర్కాలో ప్రాంత రైలు స్టేషన్లలో సౌకర్యాలు పెంచాలని ఆయన కోరారు.

ముఖ్యఅతిథి శ్రీ శ్రీనివాసన్ స్వాగతం చెప్పిన రాష్ట్ర ప్రయాణీకుల సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. కృష్ణజీ రాష్ట్రంలో ఆహార సౌకర్యాలు అభివృద్ధికి కృషిచేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వంపై ఆంధ్రప్రదేశ్ వారు మెంటు పత్రాలు పంపుతామని తెలియజేశారు.

సభ ముగింపు సందర్భంగా శ్రీ శ్రీనివాసన్‌ను పుష్పమాలాలంకృతులను చేశారు. శ్రీయుతులు కె. సీతారామారావు, టి. బసవయ్య, ఎం. వి. సుబ్బారావు ప్రసంగించారు.

వేతన నిర్ణాయక సంఘం నివేదిక

ఆగస్టు 15 లోగా సమర్పించాలని మెమొరాండం

న్యూఢిల్లీ, జులై 23— వేతన నిర్ణాయక సంఘం ఎదుట ఆగస్టు 15 నాటికి సమర్పించాలని కోరుతూ 60 వేల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంతకాలు చేసిన మెమొరాండాన్ని అందజేయగల ప్రతినిధి బృందం రాష్ట్రపతి శ్రీ గిరికి సమర్పించారు.

తగిన జాతీయ సహాయం ప్రకటించాలని కూడా వీరు కోరారు.

అనుదాలవలస పంచాయితీ సమితిలో రక్షిత నీటి సరఫరా

హైదరాబాద్, జులై 23— శ్రీకాకుళం జిల్లా అనుదాలవలస పంచాయితీ సమితిలో రక్షిత నీటి సరఫరా పథకాన్ని అమలు జరపాలని పంచాయితీరాజ్ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారిని కోరుతూ శాసనసభ్యుడు శ్రీ పైడి శ్రీరామమూర్తి ఒక ఒక పని ఎక్కాన్ని అందజేశారు.

పథకానికి సంబంధించిన సాంకేతిక వివరాలు పూర్తి అయి దాదాపు సంవత్సరాలు గడచినదని ఆయన ఆ విజ్ఞాపనపత్రంలో పేర్కొన్నారు.

ఆగస్టు రెండవ వారంలో పని ప్రారంభించడం జరుగుతుందని మంత్రి శ్రీ హయగ్రీవాచారి హామీ ఇచ్చినట్లు శ్రీ శ్రీరామమూర్తి తెలిపారు.

జాతీయంచేసిన బ్యాంకుల డిపాజిట్లు

1972 మార్చినాటికి 7524 కోట్ల మేరకు పెరుగుదల

న్యూఢిల్లీ, జులై 23— 1969 జులైలో జాతీయం చేయబడిన బ్యాంకుల డిపాజిట్స్ సుమారు 661 కోట్ల రూపాయలు వుండగా 1972 మార్చి నాటికి అది 7524 కోట్లకు పెరిగింది.

1970-71లో డిపాజిట్స్ 17.5 శాతం పెరుగగా 1969-70లో 15.9 శాతం వుంది. అటువంటి డిపాజిట్స్ 1972 మార్చి అంతకు 19.4 శాతం పెరిగాయి.

బ్యాంకులు 1969 జులై 19వ తేదీన జాతీయం చేయబడినవుడు 8,284 బ్రాంచీలు వుండగా 1972 మార్చినాటికి 13 వేల 301 బ్రాంచీలు ఏర్పడినాయి.

భూ సంస్కరణ చట్టాలలో లోపాలు

శ్రీ జయప్రకాశ్ వివరణ

మద్రాసు, జులై 23— భూ సంస్కరణల చట్టాలలోని లోపాలు, రెవిన్యూ శాఖ సిబ్బంది, భూస్వాములు, దేవాలయ అధికారులతో లాలూచీ కావడం, భూములు కొద్దిమంది పేరనే పేరుకు పోవడానికి కారణాలని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు.

తంజావూరులో పర్యటించిన పర్యోదయ నాయకుడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధిని కలుసుకున్నట్లు తమిళనాడు పర్యోదయ మండలి ప్రతినిధి ఒకరు చెప్పారు.

భూమి దున్నేవారి ఆక్రమణ హక్కును స్థిరీకరించవలసిందిగా ఆయన ముఖ్యమంత్రికి చెప్పారని విన్నవించారు.

ధరల పెరుగుదలపట్ల ఆందోళన

సోషలిస్టు వారి నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 23— ధరల పెరుగుదల, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులు విధించే విధానాలు, భూ సంస్కరణల అమలులో వైఫల్యం వంటి విషయాలు సూచకంగా దేశవ్యాప్తంగా ఆందోళన జరపాలని సోషలిస్టు పార్టీ నిర్ణయించింది.

ఈ విషయాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మధులిమాయే ప్రకటించారు.

బీహార్, ఉత్తరప్రదేశ్, హరియానాలలో తక్కెడ మిలాం జాతీయకరణ జరపాలని కూడా పార్టీ కోరుతుంది. వ్యవసాయ కూలీలకు కనీస వేతనం నిర్ణయించాలన్నది మరొక కోరిక.

సహకార రంగంలో బీడీ ఫ్యాక్టరీలు

కార్మిక ప్రతినిధులతో రాష్ట్ర మంత్రి చర్చలు

విజయవాడ, జులై 23— సహకార రంగంలో బీడీ ఫ్యాక్టరీలను నెలకొల్పే విషయమై రాష్ట్ర కార్మిక మంత్రి ఇటీవల హైదరాబాదులో ఏర్పాటుచేసిన సమావేశంలో చర్చ జరిగింది.

ఈ సమావేశానికి బీడీ పరిశ్రమకు సంబంధించిన కార్మిక ప్రతినిధులు హాజరైనారు.

రాష్ట్ర ప్రభుత్వం కొందరు ప్రతినిధులను తెలంగాణ నుంచి అక్కడ బీడీ ఫ్యాక్టరీలు పనిచేస్తున్న తీరు తెన్నులపై పరిశీలన జరిపించాలని ప్రతినిధులు కోరారు.

శ్రీ ఎస్. ఎ. డాంగే 25 న హైదరాబాద్ రాక

హైదరాబాద్, జులై 23— భారత కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే 25 వ తేదీన ఇక్కడకు వస్తున్నారు. ఆయన కమలాపురం పరిమితి తగ్గించడం కాదనంచేసి. వెంటనే అమలు జరపవలసిందిగా కోరుతూ 26 వ తేదీన జరగనున్న

క్రీడాభిరామం

1975లో ప్రపంచ క్రికెట్ పోటీలు

అంతర్జాతీయ సంఘం కార్యదర్శి గ్రిఫిత్ వివరణ

లండన్, జులై 23— 1975 క్రికెట్ సీజన్ అయిపోయిన వెంటనే వరలు కప్ క్రికెట్ పోటీలు జరుగుతాయని అంతర్జాతీయ క్రికెట్ సంఘం మొన్నఇక్కడ తీర్మానించింది.

ఎమ్. సి. సి. కార్యదర్శి విల్లి గ్రిఫిత్ ఇలా అన్నారు

"1973లో కాదుగాని పాద్యమైనంత త్వరలో క్రికెట్‌లో ప్రపంచ క్రికెట్ కప్ పోటీలు జరపాలని నిర్ణయించాం.

"ఎన్ని పోటీలు జరగాలి, అవి ఎన్ని రోజులు జరగాలి అన్న అంశాన్ని అంతర్జాతీయ క్రికెట్ సంఘం సబ్‌కమిటీ నిర్ణయిస్తుంది" అని ఆయన అన్నారు.

క్రికెట్ నిబంధనలు మొదటి సారిగా 1835 లో రూపొందించబడి వున్నందువల్ల తిరిగి మూడవసారి వ్రాయవలసి వుందని ఆయన పేర్కొన్నారు.

గుంటూరులో వచ్చే నెల లీగ్ క్రికెట్ పోటీలు

గుంటూరు, జులై 23— లీగ్ క్రమ్ నాకౌట్ ప్రాతిపదికన వచ్చేనెల గుంటూరు శ్రీ భద్రయ్య మెమోరియల్ క్రికెట్ పోటీలు జరుగుతాయని జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి తెలియజేశారు.

అడ్మిషన్ ఫీజు పదిరూపాయలు, ప్రవేశ రుసుము అయిదు రూపాయలు దరఖాస్తుతో పాటు ఈ దిగువ అడ్రసుకు పంపించాలని:

"కొమ్మనాపల్లి సీతారామారావు, గుంటూరు డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్, గుంటూరు క్రికెట్ క్లబ్, 3వ లైను, అరండల్ పేట గుంటూరు-2

పలాస–హౌరా సెక్షన్‌లో రైలు మార్గానికి పనిచేస్తున్న మిమ్మతు చేసినట్లు హైదరాబాద్‌లో 21 వ తేదీన అధికారిత్వా ప్రకటించారు.

నొప్పులు, బాధలు, నివారణకు మందు!

మీ నొప్పులు, బాధలకు అమోఘమైన మందు ఏమిటో తెలుసా? దత్తపుత్రుడు చిత్రం చూసి మరదలి చేత ఆ విధంగా కౌపడం పెట్టించుకోండి!

లక్ష్మీఫిలింస్

జూలై 28 మ్యాట్నీతో ప్రారంభం!

మనుగాలకో ప్రేమామరగాథలున్నై! అవి బిడ్డల్ని నేవిస్తుంటి! పెద్దల్ని గౌరవిస్తుంటి! సంసారాన్ని స్వర్గం చేస్తుంటి!



మహాజాతి ఫిల్మ్స్ వారి

ప్రాణస్నేహితుడు

దర్శకత్వం: ఎమ్. ప్రతిరుమలగు

అన్నపూర్ణా

ANNAPURNA

మామూలు రకం కాఫీలపై విశ్వాసం వద్దు!

స్వచ్ఛమైన కాఫీ మాత్రమే కొనాలని పట్టుబట్టండి

ప్రత్యేక రుచి నిస్తుంది

ఇది చిక్కనైన సంతుష్టికరమైన కాఫీ. దక్షిణాదిలోని కాఫీప్రియుల రుచికి అనుగుణ్యంగా ప్రత్యేకంగా తయారుచేయబడినది.

ప్రత్యేక మైన రంగు

చిక్కనైన మంచి కాఫీకి అర్థ చెంచా పొడి చాలు. మీ కప్పులో నల్లని ఎక్కువ సంతృప్తి నిచ్చే కాఫీ తయారవుతుంది.

ప్రత్యేక మైన వాసన

లాజాగా సువాసన రుచిపోకుండా భద్రపరచటానికి మనదేశంలో రికరి ప్రప్రథమంగా ముందడుగు వేసింది. లేలికగా తెరవగల ప్లాస్టిక్ మూతతో లోపల "సేఫ్టీ సీలు వున్న" రికరి లభ్యమవుతుంది.

నేడు లభించే నీసాలన్నిటికన్న ఆధునికమైనది.



ధర Rs.2.87 ఇతర పన్నులు అదనం

కొత్తది! అధికస్థాయి

రికరి ఇన్‌స్టంట్

ఇది ప్రత్యేక మైనది! ఇది నెస్‌కాఫే వారుతయారు చేసినది

RACIL-A-876-TEL.